

ఫారం నింపడంలో ఓటర్లకు తికమక
ఓటర్లకు అవగాహన కల్పించడంలో
అధికారుల విఫలం
అందుబాటులో లేని 2002 ఓటర్ జాబితా
ఫారాలు పంపిణి చేసి చేతులు
దులుపుకున్న బిఎల్వోలు
ఫారం నింపేందుకు ఇతరుల
వద్దకు పరుగులు పెడుతున్న ఓటర్లు

16 లో

గగనం..గణన ఫారం



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 12, జులై 2026 16 పేజీలు

చినుకు రాల్తలేదు



వర్షాల తీరుపై సందిగ్ధం..
పెరిగిన సాగు ఖర్చులు..
గిట్టుబాటు ధరపై భరోసా లేక రైతుల్లో ఆందోళన

వేములవాడ రూరల్ ప్రభాత వార్త : ఆషాఢం మొదలైంది. ఆకాశంలో మేఘాలు కనిపిస్తున్నా రైతు మనసులో మాత్రం నమ్మకం కనిపించడం లేదు. గతంలో ఈ సమయానికి పొలాల్లో ట్రాక్టర్ల సందడి, విత్తనాల చల్లింపు, సాగు పనులతో కళకళలాడే గ్రామాలు.. ఈసారి మాత్రం ఆలోచనల్లో మునిగిపో యిన రైతులతో కనిపిస్తున్నాయి. ఏ రోజు వర్షం పడుతుందో, పడినా ఎంత కాలం కొనసాగుతుందో, ఏ పంట వేస్తే నష్టం ఉండదో అర్థం కాక అన్నదాత అయోమయంలో ఉన్నాడు. ఒకవైపు వర్షాలు ఆలస్యమవుతుండగా, మరోవైపు ఒక్కసారిగా కురుస్తున్న భారీ వర్షాలు రైతుల్లో మరింత ఆందోళన పెంచుతున్నాయి. గత కొన్నేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, ఎండల తీవ్రత కారణంగా అనేక మంది రైతులు నష్టాలను చవి చూశారు.



భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీసర్వే లక్ష్యం

5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలి
గత ప్రభుత్వం ధరణి ఏర్పాటుతో ప్రతి ఒక్కరు ఇబ్బందులు
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2 లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీసర్వే లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.భూ రీసర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్, సెర్ప్ సీఈవో దివ్య రాజన్ పాల్గొన్నారు.

మారుపేర్లతో సింగరేణి కార్మికులకు ఓటు చిక్కులా?

ఎస్ఐఆర్ ప్రక్రియపై అపోహలు..
పేర్ల వివరాలు సరిపోలకపోతేనే ఇబ్బందులు
ఓటరు కార్డు-ఆధార్ వివరాలు ఒకేలా ఉంటే ఆందోళన అవసరం లేదు

2లో

గోదావరిఖని, ప్రభాత వార్త: దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సింగరేణి కార్మికుల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సింగరేణి ఉద్యోగ రికార్డుల్లో మారుపేర్లు, దత్తత పేర్లు లేదా పాత పేర్లతో పనిచేస్తున్న కార్మికులు తమ ఓటు హక్కుకు ఎలాంటి ప్రమాదం ఉందా అనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తే, సింగరేణి ఉద్యోగ రికార్డుల్లోని మారుపేర్ల వల్ల నేరుగా ఓటు హక్కు రద్దు అయ్యే పరిస్థితి లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే వ్యక్తిగత గుర్తింపు పత్రాల్లో పేర్లు, ఇంటి పేరు, తండ్రి పేరు వంటి వివరాల్లో వ్యత్యాసాలు ఉంటే మాత్రం సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు.

మారుపేర్లతో సింగరేణి
కార్మికులకు ఓటు చిక్కులా?

ఎస్ఐఆర్ ప్రక్రియపై అపోహలు..
పేర్ల వివరాలు సరిపోలకపోతేనే ఇబ్బందులు
ఓటరు కార్డు-ఆధార్ వివరాలు ఒకేలా ఉంటే ఆందోళన అవసరం లేదు

గోదావరిఖని, ప్రభాత వార్త: దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై సింగరేణి కార్మికుల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సింగరేణి ఉద్యోగ రికార్డుల్లో మారుపేర్లు, దత్తత పేర్లు లేదా పాత పేర్లతో పనిచేస్తున్న కార్మికులు తమ ఓటు హక్కుకు ఎలాంటి ప్రమాదం ఉందా అనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తే, సింగరేణి ఉద్యోగ రికార్డుల్లోని మారుపేర్ల వల్ల నేరుగా ఓటు హక్కు రద్దు అయ్యే పరిస్థితి లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే వ్యక్తిగత గుర్తింపు పత్రాల్లో పేర్లు, ఇంటి పేరు, తండ్రి పేరు వంటి వివరాల్లో వ్యత్యాసాలు ఉంటే మాత్రం సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రధాన ఉద్దేశం ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయడమే. ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటర్లు నమోదు కావడం, మరణించిన వారి పేర్లు కొనసాగడం, తప్పుడు నమోదులను తొలగించడం, అర్హులైన వారిని మాత్రమే జాబితాలో కొనసాగించడం ఈ ప్రక్రియ లక్ష్యం. ఈ నేపథ్యంలో ప్రతి ఓటరు వివరాలను సంబంధిత ధ్రువపత్రాలతో సరిపోల్చి పరిశీలిస్తున్నారు.

సింగరేణి రికార్డులు వేరు... ఓటరు రికార్డులు వేరు

సింగరేణి సంస్థలో గతంలో కుటుంబ ఉద్యోగాలు, దత్తతలు, వారసత్వ నియామకాల కారణంగా కొంతమంది ఉద్యోగులు మారుపేర్లతో లేదా పాత పేర్లతో ఉద్యోగ రికార్డులు కలిగి ఉన్నారు. ఈ పేర్లు ఉద్యోగ సేవా పుస్తకం, పీఎఫ్, గ్రాట్యుటీ, పదవీ విరమణ ప్రయోజనాలకు మాత్రమే పరిమితం అవుతాయి. ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా పరిశీలనలో సింగరేణి సర్వీస్ బుక్ లేదా కంపెనీ రికార్డులను ఆధారంగా తీసుకోదు. కాబట్టి కంపెనీ రికార్డుల్లో మారుపేరు ఉండటం ఒక్కటే ఓటు తొలగింపునకు కారణం కాదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

ఎక్కడ వస్తుంది అసలు సమస్య?

ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియలో ఆధార్, ఓటరు కార్డు, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఇతర ప్రభుత్వ రికార్డుల మధ్య వివరాలను సరిపోల్చే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ సమయంలో ఆధార్‌లో ఒక పేరు, ఓటరు కార్డులో మరో పేరు, రేషన్‌కార్డులో ఇంకో పేరు ఉంటే సాఫ్ట్‌వేర్ వాటిని వ్యత్యాసంగా గుర్తించే అవకాశం ఉంది. అలాగే తండ్రి పేరు, ఇంటి పేరు, పుట్టిన తేదీ లేదా చిరునామాలో తేడాలు ఉంటే బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) వివరణ కోరే అవకాశం ఉంది. ఇలాంటి సందర్భాల్లో అవసరమైన ధ్రువపత్రాలు సమర్పిస్తే సమస్య పరిష్కారమవుతుంది.

కార్మికులు ఏమి చేయాలి?

సింగరేణి కార్మికులు ముందుగా తమ ఓటరు గుర్తింపు కార్డులోని పేరు, ఇంటి పేరు, తండ్రి పేరు, వయస్సు, చిరునామా వంటి వివరాలు ఆధార్ కార్డు, ఇతర గుర్తింపు పత్రాలతో సరిపోతున్నాయో లేదో పరిశీలించాలి. ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దుకునే చర్యలు తీసుకోవాలి. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు ఇంటింటికీ వచ్చినప్పుడు సరైన వివరాలు అందించి, అవసరమైన ధ్రువపత్రాలను చూపించడం ద్వారా భవిష్యత్‌లో వచ్చే ఇబ్బందులను నివారించవచ్చు.

అపోహలకు తావివ్వొద్దు

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై రాజకీయ వర్గాల్లోనూ, ప్రజల్లోనూ విస్తృత చర్చ జరుగుతున్న వేళ సింగరేణి కార్మికుల్లో కూడా అనవసర ఆందోళనలు కనిపిస్తున్నాయి. అయితే ఉద్యోగ రికార్డుల్లో మారుపేర్లు ఉన్నాయనే ఒక్క కారణంతో ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి లేదని ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉన్న అధికారులు చెబుతున్నారు. కానీ వ్యక్తిగత గుర్తింపు పత్రాల్లో పేర్లు, వివరాల్లో వ్యత్యాసాలు ఉంటే వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సరిచేసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. సింగరేణి బొగ్గు గనుల్లో వేలాది మంది ఉద్యోగులు పనిచేస్తున్న నేపథ్యంలో ప్రతి కార్మికుడు తన ఓటరు నమోదు వివరాలను ఒకసారి పరిశీలించుకోవడం ద్వారా భవిష్యత్‌లో అనవసర ఇబ్బందులను నివారించుకోవచ్చని ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు కావడంతో, వివరాల సవరణపై అప్రమత్తంగా ఉండటం ఇప్పుడు అత్యంత అవసరంగా మారింది.

భూ సమస్యల శాశ్వత
పరిష్కారానికే భూ రీసర్వే

రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి
కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి
మార్చి2027 నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీసర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి భూ రీసర్వే, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కా రం, ఇందిరమ్మ ఇండ్లు, విద్యార్థుల యూనిఫాంల పంపిణీపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తెచ్చామ న్నారు. పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరిం చాలన్నారు. మార్చి2027 నాటికి మూడు విడతల్లో రీసర్వే పూర్తి చేయాలని, తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేయాలని చెప్పారు. రీసర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.60 చెల్లిస్తామని, జూలై 28లోపు చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, రెండో విడతలో గుడిసెల్లో నివసించే వారికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అలాగే ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్డీఓలు గంగయ్య, సురేష్ పాల్గొన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీసర్వే లక్ష్యం
5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలి
గత ప్రభుత్వం ధరణి ఏర్పాటుతో ప్రతి ఒక్కరు ఇబ్బందులు
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ రీ సర్వే లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.భూ రీసర్వే, భూ భారతి అమలు, సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్, సెర్ప్ సీఈవో దివ్య రాజన్ పాల్గొన్నారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బి. ఎస్ లత ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ..మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు.ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.6 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యలను పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. తిరస్కరణలకు గల కారణాలను గుర్తించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీసర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. భూముల రీ సర్వే కోసం శిక్షణ పొందిన 5,700 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు.పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీసర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ఆయా గ్రామాల రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపడుతున్నట్లు తెలిపారు.రీసర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీసర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది, పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు. ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి2027 నాటికి మూడు విడతల్లో రీసర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రీసర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జూలై 28లోపు విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. వారికి బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు.ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరితగతిన జారీ చేయాలని సూచించారు.పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీసర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు అనంతరం నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండో విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు...రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ.. తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీసర్వేను నవంబర్‌లోపు పూర్తి చేయాలని, రెండో విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు...వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ..జిల్లాలోని 70 గ్రామాల్లో జరుగుతున్న రీసర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో అదనంగా 5 రోవర్స్ కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఆర్డీవోలు, తాహసిల్దార్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో పూర్తిస్థాయిలో సర్వే చేయాలని అన్నారు. అదే విధంగా జిల్లాలో జరుగుతున్న సర్ (ఎస్.ఐ. ఆర్) నమోదు శాతాన్ని మెరుగుపరచాలని అన్నారు. తహసిల్దార్లు, బి.ఎల్.వో లతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో రెవెన్యూ సదస్సులలో వచ్చిన సాధా బైనామాల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి నరసింహారావు, సర్వే ఏడి కిషన్ ప్రసాద్ కలెక్టరేట్ ఏ.వో కిషన్, మున్సిపల్ కమిషనర్లు, తాహసిల్దార్లు, లైసెన్స్ సర్వేయర్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

అయోమయంలో అన్నదాత

వర్షాల తీరుపై సందిగ్ధం..
పెరిగిన సాగు ఖర్చులు..
గిట్టుబాటు ధరపై భరోసా లేక రైతుల్లో ఆందోళన

వేములవాడ రూరల్ ప్రభాత వార్త: ఆషాఢం మొదలైంది. ఆకాశంలో మేఘాలు కనిపిస్తున్నా రైతు మనసులో మాత్రం నమ్మకం కనిపించడం లేదు. గతంలో ఈ సమయానికి పొలాల్లో ట్రాక్టర్ల సందడి, విత్తనాల చల్లింపు, సాగు పనులతో కళకళలాడే గ్రామాలు.. ఈసారి మాత్రం ఆలోచనల్లో మునిగిపో యిన రైతులతో కనిపిస్తున్నాయి. ఏ రోజు వర్షం పడుతుందో, పడినా ఎంత కాలం కొనసాగుతుందో, ఏ పంట వేస్తే నష్టం ఉండదో అర్థం కాక అన్నదాత అయోమయంలో ఉన్నాడు. ఒకవైపు వర్షాలు ఆలస్యమవు తుండగా, మరోవైపు ఒక్కసారిగా కురుస్తున్న భారీ వర్షాలు రైతుల్లో మరింత ఆందోళన పెంచుతున్నాయి. గత కొన్నేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, ఎండల తీవ్రత కారణంగా అనేక మంది రైతులు నష్టాలను చవి చూశారు. ఆ అనుభవం ఇంకా మరువకముందే ఈ ఖరీఫ్ సీజన్ కూడా అనిశ్చితితో ప్రారంభం కావడంతో రైతులు అడుగు ముందుకు వేయాలా, వద్దా అనే సందిగ్ధంలో ఉన్నారు.ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చులు, ట్రాక్టర్ అద్దెలు గణనీయంగా పెరిగాయి. ఎకరాకు పెట్టుబడి గతంతో పోలిస్తే వేల రూపాయలు అధికమైందని రైతులు చెబుతున్నారు. పెట్టుబడి పెట్టినా చివరకు పంట చేతికి వస్తుందా.. వచ్చినా మార్కెట్లో గిట్టుబాటు ధర దొరుకుతుందా.. అనే ప్రశ్నలు వారిని వెంటాడుతున్నాయి. గత సీజన్‌లో పండించిన ధాన్యం, పత్తి, మొక్కజొన్న వంటి పంటలకు ఆశించిన ధర రాకపోవడంతో పలువురు రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయారు. కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యం, మార్కెట్‌లో ధరల హెచ్చు తగ్గులు, రవాణా సమస్యలు కూడా రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టాయి. ఈ పరిస్థితుల్లో ఈసారి ఏ పంట సాగు చేయాలనే నిర్ణయంపై కూడా రైతులు పునరాలోచన చేస్తున్నారు.

వ్యవసాయ నిపుణులు మాత్రం వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, నేల స్వభావానికి అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే ప్రభుత్వం వాతావరణ అంచనాలను గ్రామీణ స్థాయిలో రైతులకు చేరవేయడం, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచడం, రైతులకు సాంకేతిక సలహాలు అందించడం అవసరమని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, రైతులు మాత్రం తమ కష్టానికి తగిన గిట్టుబాటు ధర, పంట నష్టపోతే వెంటనే పరిహారం, సాగుకు అవసరమైన ఇన్‌పుట్లు సకాలంలో అందితేనే వ్యవసాయం నిలదొక్కుకుంటుందని చెబుతు న్నారు. ప్రకృతి సహకరిస్తేనే పంట.. ప్రభుత్వం అండగా ఉంటేనే రైతు భవిష్యత్తు అనే భావన ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఖరీఫ్ సీజన్ ఎలా ఉండబోతుందో అన్న ఆందోళన మధ్య, ఆకాశం వైపు ఆశగా చూస్తూ.. పొలం గట్టుపై నిలబడి వాన కోసం ఎదురుచూస్తున్న అన్నదాత కళ్లల్లో ఒకటే ప్రశ్న కనిపిస్తోంది.

జనాభా పెరుగుదలతోనే మోలిక వసతుల కొరత

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ వై. పవిత్ర

బసంత్‌నగర్‌లో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా

ఘనంగా అవగాహన ర్యాలీ

ఈనెల 18 వరకు కుటుంబ నియంత్రణ

సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తీవ్రమైన జనాభా పెరుగుదల కారణంగానే ప్రజలకు కావలసిన కనీస మోలిక వసతుల సమస్య ఏర్పడుతుందని పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ వై. పవిత్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని బసంత్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) నుండి స్థానిక బస్‌స్టాండ్ వరకు వైద్య సిబ్బందితో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, ప్రజలందరూ స్వచ్ఛందంగా 'ఒకరు ముద్దుఇద్దరు హద్దు' అనే భావనను కలిగి ఉండాలని, కుటుంబ నియంత్రణ పాటించడంతో పాటు గర్భధారణల మధ్య సరైన కాల వ్యవధిని పాటించడం ఎంతో ముఖ్యమన్నారు. శనివారం నుండి ఈనెల 18వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కుటుంబ నియంత్రణ ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి మరియు రామగుండం జీజీహెచ్‌లో ఉచిత సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. కాపర్‌టి, అంతరా ఇంజెక్షన్లు, నిరోధ్ వంటి తాత్కాలిక పద్ధతులతో పాటు డీపీఎల్, ట్యూబెక్టమీ, వాసెక్టమీ లాంటి శాశ్వత ఆపరేషన్ల సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీభవాని, స్థానిక వైద్యాధికారి డాక్టర్ శరళి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దపట్నం మహోత్సవాలకు ముస్తాబైన మల్లన్న ఆలయం





ఓదెల, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రాచీన శైవక్షేత్రంగా, కాకతీయుల కాలం నాటి చారిత్రక దేవాలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి (ఓదెల మల్లన్న) దేవస్థానం ఈనెల 12, 13 తేదీల్లో నిర్వహించనున్న పెద్దపట్నం, అగ్నిగుండం మహోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. మహోత్సవాల నిర్వహణకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, కార్యనిర్వహణ అధికారి బొడ్కా సదయ్య ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 12న ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, మండప స్థాపన, శ్రీ విఘ్నేశ్వరారాధనతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. రాత్రి అత్యంత వైభవంగా పెద్దపట్నం, అగ్నిగుండం ప్రజ్వలన నిర్వహించనున్నారు.ఈనెల 13న ఉదయం 5 గంటలకు అగ్నిగుండం కార్యక్రమం అనంతరం భక్తులకు దక్షిణద్వార కటాక్షం కల్పించనున్నారు. అనంతరం ఉదయం 9 గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, మంత్రపుష్పం, తీర్థప్రసాదాల పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకులు వీరభద్రయ్య తెలిపారు మహోత్సవాలకు వేలాదిగా తరలివచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని ఆలయ గోపురం, ప్రధాన ద్వారాలను విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు అలాగే భక్తులకు చలువ పందిళ్లు, తాగునీరు, పారిశుధ్య సదుపాయాలు, క్యూ లైన్లు, ఇతర మోలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

సీఐ రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్..

సుల్తానాబాద్, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయడమే లక్ష్యంగా ప్రత్యేక వాహన తనిఖీలు చేపడుతున్నట్లు సుల్తానాబాద్ సీఐ రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్ తెలిపారు. శనివారం రాత్రి పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో పోలీసులు విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల వాహనాలను ఆపి వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సీ), చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు, కాలుష్య నియంత్రణ (పీయూసీ) ధ్రువీకరణ పత్రాలు తదితర అవసరమైన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అవసరమైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా సీఐ రంజిత్‌రావు మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని చట్టబద్ధమైన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని స్పష్టం చేశారు. రహదారులపై నిరక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో సీఐ రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్‌తో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఆన్లైన్ బెట్టింగ్ లతో అప్పుల పాలు, యువకుడు ఆత్మహత్య



మానకొండూర్, ప్రభాతవార్త :

ఆన్ లైన్ లో బెట్టింగ్లతో సుమారు పది లక్షలకు పైగా అప్పులు చేసి, చేసిన అప్పులు తీర్చలేక అప్పుల బాధతో పెరుమాండ్ల ప్రవన్ కళ్యాణ్ (26) అనే యువకుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మానకొండూర్ మండల పరిధిలోని కొండపల్కల గ్రామానికి చెందిన పెరుమాండ్ల మొగిలి పద్మ దంపతులకు పవన్ కుమార్, పవన్ కళ్యాణ్ ఇద్దరు కుమారులు, చిన్న కుమారుడు పెరుమాండ్ల పవన్ కళ్యాణ్ గత కొంతకాలంగా ఆన్లైన్ బెట్టింగ్ కోసం సుమారుగా రూ. 10 లక్షల వరకు అప్పులు చేసి ఆన్లైన్ గేమ్ లో పోగొట్టుకున్నాడు. దీంతో చేసిన అప్పులు తీర్చలేక అప్పుల బాధ తాళలేక ఈనెల 6న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులు పవన్ కళ్యాణ్ ను కరీంనగర్ ప్రవేట్ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించారు. ఆసుపత్రిలో ఐదు రోజులు చికిత్స పొందుతూ పవన్ కళ్యాణ్ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి మొగిలి గతంలోనే మృతి చెందాడు. భర్త మృతి చెందినప్పటి నుండి ఇద్దరు కుమారులను భార్య పద్మ కూలి పని చేసుకుంటూ పిల్లల్ని పోషించుకుంది. చిన్న కుమారుడు పవన్ మృతి చెందిన విషయం తెలుసుకున్న తల్లి, కుటుంబ సభ్యుల రోదనలు పలువురుని కండతడి పెట్టించాయి. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు మానకొండూరు సిఐ శ్రీలత తెలిపారు.

ప్రైవేట్ టీచర్ కావేటీ వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల పట్టణానికి చెందిన ప్రైవేట్ టీచర్ కావేటీ వెంకన్న కొద్ది రోజుల క్రితం నూకపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందగా మోతే రోడ్డు లో శంకర్ ఘాట్ లో వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

నేరాలు-దారుణాలు

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

రూ.2.80 లక్షల ఆస్తి నష్టం

పెగడపల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన శ్రీ మాదాసు మల్లేశం నివాసంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంటిలో ఉన్న ఫ్రిడ్జ్, బియ్యం, గ్యాస్ సిలిండర్, వంట సామగ్రి, దుస్తులు, నగదు రూ.30,000, వెండి పట్టీలు, పిల్లల విద్యా సర్టిఫికెట్లు, ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా కాలిపోయి ధ్వంసమయ్యాయి.ఈ ఘటనలో సుమారు రూ.2.80 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత కుటుంబం తెలిపింది. సమాచారం అందుకున్న స్థానికులు మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చింది. ఘటన స్థలాన్ని ఆర్ ఐ శ్రీనివాస్ పరిశీలించి పంచనామా నిర్వహించారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే ఆదుకుని తగిన ఆర్థిక సహాయం అందించాలని గ్రామ సర్పంచ్ రమేష్ నాయక్, గ్రామ ప్రజలు కోరారు.

తొమ్మిది నెలల వ్యవధిలో ఒకే కుటుంబంలో ముగ్గురి ఆత్మహత్య

అనాథలైన ముగ్గురు చిన్నారులు



గొల్లపల్లి, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలో వరుస విషాదాలు ఒక కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేశాయి. తొమ్మిది నెలల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు చిన్నారుల పరిస్థితి ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది.స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. రాపల్లి గ్రామానికి చెందిన కల్లేపల్లి గౌతమి (32) శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో వాసానికి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె భర్త మహేష్ తొమ్మిది నెలల క్రితం ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అనంతరం గౌతమి తీవ్ర మానసిక వేదనలో ఉండేదని గ్రామస్తులు తెలిపారు.ఇదే కుటుంబంలో గౌతమి తమ్ముడు పవన్ కూడా ఆరు నెలల క్రితం ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇలా తొమ్మిది నెలల వ్యవధిలోనే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు, అదీ 30 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారు ప్రాణాలు కోల్పోవడం గ్రామస్థులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.ఈ దంపతులకు హర్షిత (15), రిషి (13), రోహన్ (10) అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఒకే ఏడాదిలో తల్లిదండ్రులిద్దరినీ కోల్పోయిన ఆ చిన్నారులను చూసి గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు. "ఇంత చిన్న వయసులోనే తల్లిదండ్రుల ప్రేమకు దూరమవడం ఎంతో బాధాకరం" అంటూ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాపల్లి గ్రామమంతా విషాదంలో మునిగిపోయింది.మృతురాలి తల్లి మారంపల్లి రాధా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు. అనాథలైన చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, దాతలు, స్వచ్ఛంద సంస్థలు వారికి అండగా నిలవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లను పట్టుకున్న పోలీసులు

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం పారుపల్లి గ్రామ సమీపం నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లను ముత్తారం పోలీసులు పట్టుకున్నారు. శనివారం అక్రమంగా తరలిస్తున్న మట్టి టిప్పర్లు అధిక లోడ్, అతి వేగంతో ముత్తారం ప్రధాన రహదారిపై వెళ్తుండగా గ్రామస్తులు అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకొని మట్టిని తరలిస్తున్న లారీలకు సంబంధించిన అనుమతి పత్రాలను పరిశీలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని గుర్తించి, పోలీస్ స్టేషన్‌కు 6 టిప్పర్లను తరలించారు.



ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్ఓల పని తీరు పరిశీలన

మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కోరుట్ల పట్టణ 158,159,160,164వ బూత్ లకు సంబందించిన 21వ వార్డు స్థానిక వార్డు కౌన్సిలర్ షహనాజ్ సుల్తాన్ రిజ్వాన్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియ బిఎన్ఓల పనితీరును పరిశీలించారు. మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ఎన్యుమరేషన్ పారాల డిజిటలైజేషన్ 100శాతం పూర్తి అయ్యే విధంగా బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఓ లకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ పారాలను డిజిటలైజేషన్ అయ్యే విధంగా బూతు స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఓ లకు పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు ఎన్యుమరేషన్ పారాలు 100 శాతం డిజిటలైజేషన్ అయ్యేలా కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నాయకులు చూసుకోవాలన్నారు.అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించబడకుండా చూడాలన్నారు. ప్రజలకు ఏ అనుమానాలు ఉన్న ఫారాలు నింపడంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే బూత్ స్థాయి నాయకుల వద్దకు వెళ్తే పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, 21 వ వార్డు కౌన్సిలర్ షహనాజ్, సుల్తానా రిజ్వాన్, 158, 159, 160, 164 వ బూత్ బిఎల్ఏ వార్డు ఆఫీసర్ అంగన్వాడీ, ఆర్పీ, ఆశాలు, స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త:

రానున్న కాలంలో క్రీడలకు కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నాయని చిన్నతనం నుండి విద్యార్థులు అథ్లెటిక్స్ పై దృష్టి సాధించాలని అథ్లెటిక్స్ వలన ఎలాంటి గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా వ్యక్తిగత ఈవెంట్ కాబట్టి క్రీడాకారులకు చక్కటి భవిష్యత్తు ఉంటుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు. పట్టణంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీలో 686 మంది పాల్గొనడం ఎంతో అభినందనీయమని, మారుమూల గ్రామాల నుండి క్రీడాకారులను వెలికితీయడం క్రీడా ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసం దృఢత్వం గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి మరోసారి ముందుండాలన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రతిష్ట పెంచేది క్రీడాకారులే అని అన్నారు. కేరళ హై స్కూల్ సొజన్యంతో క్రీడాకారులకు మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్ అందించడం ఎంతో అభినందనీయమని, ఈ



పోటీలు మిడిల్ డిస్టెన్స్ ,లాంగ్ డిస్టెన్స్, 600,800 మీటర్ రన్నింగ్, 1500, 2000, 3000, 5000 మీటర్ల రన్నింగ్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలో చక్కటి ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల18, తేదీన,మెదక్ లో జరిగే, రాష్ట్రస్థాయి పోటీలకు 40 మంది క్రీడాకారులను ఎంపిక చేసినమని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల కోరుట్ల పట్టణ అధ్యక్షులు, ఎం ఏ భారీ, వార్డు కౌన్సిలర్ సురేందర్, అథ్లెటిక్స్ అసోసియేషన్ సంఘం ఉపాధ్యక్షులు గజల్లి రాందాస్, కొమురయ్య, కోశాధికారి, క్రీడా ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవి ,శంకర్, గంగాధర్, లక్ష్మ ణ్, తదితరులు పాల్గొన్నారు

కోరుట్ల మున్సిపాలిటీలో ముమ్మరంగా డెంగ్యూ, మలేరియా అవగాహన కార్యక్రమాలు

పలు వార్డుల్లో మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్

క్షేత్రస్థాయి తనిఖీలు

వార్డులో ప్రతిష్టాత్మకంగా 'డ్రైడే డ్రై డే' నిర్వహణ

కోరుట్ల, ప్రభాతవార్త:



వర్షాకాలం నేపథ్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కొరుట్ల మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణ, సీజనల్ వ్యాధులపై ముమ్మరంగా అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర , మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత కలిసి పట్టణంలోని పలు వార్డులలో స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు, ప్రజలకు పలు సూచనలు చేశారు. పట్టణంలోని పలు వార్డులో డ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ప్రతి రోజు ఇండ్లలోని కూలర్లు, పూల కుండీలు, పాత టైర్లు, ట్యాంకులలో ఉన్న నిల్వ నీటిని పారబోసి, వాటిని పొడిగా ఉంచుకోవాలని వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర, చైర్ పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ ప్రజలంతా సమన్వయంతో పరిసరాల పరిశుభ్రతను పాటించి, కొరుట్ల మున్సిపాలిటీని డెంగ్యూ, మలేరియా రహిత పట్టణంగా మార్చడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా మాస్ట్రో కళాశాల స్వాగతోత్సవ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:





పట్టణంలోని మాస్ట్రో జూనియర్ కళాశాల స్వాగతోత్సవ వేడుకలు ముక్కాస్ కన్వెన్షన్ ఘనంగా నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి అథితులుగా వివిద పాఠశాలల కరస్పాండెంట్స్ బారీ, మహదేవ్, సత్యనారాయణ, రమేష్, బిపక్, శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025..26 విద్యా సంవత్సరంలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటికి అనుగుణంగా కష్టపడి చదివి సమాజానికి ఉపయోగపడే విధంగా వివిద రంగాలలో స్థిరపడాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోషకులు, ఉపన్యాసకబృందం పాల్గొన్నారు.

.కోరుట్ల మున్సిపాలిటీలో 'క్యాచ్ ది రైన్' ప్రతిజ్ఞ

కోరుట్ల, ప్రభాతవార్త :

జలశక్తి అభియాన్ 3.0 కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో క్యాచ్ ది రైన్ ప్రతిజ్ఞా కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత, మున్సిపల్ కమిషనర్ వి.రాఘవేంద్ర నేతృత్వంలో అధికారులు, సిబ్బంది అందరూ కలిసి నీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణ, సుస్థిర జల నిర్వహణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ తిరుమల వసంత, కమిషనర్ రాఘవేంద్ర మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం ప్రతి ఒక్కరూ వర్షపు నీటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని భూగర్భ జలాల పెంపుదలకు సహకరించాలని, నీటి వృథాను పూర్తిగా నివారించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

కథలాపూర్ ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లను పంపిణీ చేశారు. అనంతరం బండి సంజయ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు,మాజీ అధ్యక్షులు కంటే సత్యనారాయణ,బద్రి సత్యం,గాంధారి శ్రీనివాస్,నరెడ్ల రవి,కథలాపూర్ మహేష్,ఆరే శివ,సర్పంచులు మల్యాల రమేష్,ధర్మపురి జెలందర్,జిల్లా సత్యం,కాసోజు ప్రతాప్ లకావత్ రాజేందర్,కంటే రాజు,వొడ్డటి సునీల్,అల్లోట్ ప్రమోద్,తెడ్డు మహేష్,గంగాధర్,ప్రసాద్,అనీల్ రెడ్డి, రాజేష్,వినోద్,మల్లేష్,తిరుపతి కిషోర్,వెంకటేష్,శేఖర్, నవీన్అనదీప్, గంగా రెడ్డి,సాయిరెడ్డి, రాజేష్,వినోద్,కమలాకర్,నాగేష్,శంకర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

భీమారం, ప్రభాతవార్త :



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ భీమారం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి బండి సంజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. భీమారం మండల అధ్యక్షులు నాగం శివకుమార్ ఆధ్వర్యంలో రాగోజీపేట గ్రామ శాఖ తరఫున రాగోజీపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భీమారం మండల శాఖ అధ్యక్షులు నాగం శివకుమార్, సర్పంచులు, ఉపసర్పంచ్లు, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు ముంజ శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి, ఉపాధ్యక్షులు దుంపెడ తిరుపతి రాజు, పొర్రగల్ల సంతోష్, మండల ఐటీ సెల్ కన్వీనర్ ధనుష్, పార్టీ నాయకులు ఏనుగుల లచ్చయ్య, జంగ మధుకర్, దుంపాల మనోజ్ రెడ్డి, కోటగిరి లింగన్న కాటిపల్లి జగన్ రెడ్డి, రాఘవ రెడ్డి, వంశీ, జలపతి రెడ్డి, రాపర్తి రమేష్, పులి రమేష్, నాగేష్, పవన్ రెడ్డి, సత్యపాల్, జనార్దన్, మహేష్, గంగారాం, భరత్, రాజేందర్, అనిల్ తదితరులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మంత్రి జూపల్లి కృష్ణారావు

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 11,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, గిరిజన సంక్షేమం, పేదల గృహ నిర్మాణం వంటి అన్ని రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ జిల్లాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా ఎస్పి నితికా పంత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆసిఫాబాద్ మండలం మానిక్‌గూడ, వాంకిడి మండలం కోమటిగూడ గ్రామాలలో 20 లక్షల రూపాయల చొప్పున నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించడం జరిగిందని, ఈ భవనాల ద్వారా గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామపంచాయతీలు గ్రామాల అభివృద్ధికి కేంద్రబిందువులుగా మారాలని, ప్రజలకు అవసరమైన సేవలు పారదర్శకంగా అందించాలని అధికారులను



ఆదేశించారు. కెరమెరి మండలం ధనోరా గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన మహిళా సమాఖ్య సంఘ భవనాన్ని ప్రారంభించడం జరిగిందని, మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ, స్వయం ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగి స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలతో పాటు సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

తల్లిదండ్రుల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

గురుకుల చైర్మన్‌గా బండెల రాజశేఖర్ ఎంపిక

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలురు), పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్‌లో తల్లిదండ్రుల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండో శనివారం సందర్భంగా నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో కమిటీ ఎన్నికలు చేపట్టగా, నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ కృష్ణమాచార్య ప్రకటించారు.నూతన కమిటీలో చైర్మన్‌గా బండెల రాజశేఖర్, వైస్ చైర్మన్‌గా లంకదాసరి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా గుండేటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా పానుగంటి శ్రీనివాస్, బొంకూరి సురేష్, కోశాధికారిగా మహంకాళి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులుగా గోలి రమేష్, కందునూరి సదయ్య, ఈర్ల వెంకటస్వామి, ఎం. రమ్యకృష్ణ, యు. అనూష, కాశీపాక భవాని, దేవి లాస్య, వి. సంతోష్, చింతనీ రాజేందర్, మంథని భానుచందర్, వి. కుమారస్వామి తదితరులు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. గురుకుల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, తల్లిదండ్రులు-పాఠశాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసేందుకు కమిటీ కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన భారీ పెట్రోల్ బంక్ ప్రమాదం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

పట్టణంలోని వరంగల్ ప్రధాన రహదారిపై ఉన్న భారత్ పెట్రోల్ బంక్‌లో శనివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం తృటిలో తప్పింది. సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా, బంక్‌లోని ఎలక్ట్రిక్ కంట్రోల్ ప్యానల్‌లోకి హైవోల్టేజ్ రావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని వెంటనే గమనించిన బంక్ యజమాని చొక్కయ్య అప్రమత్తం చేయడంతో మేనేజర్ స్వామి, సిబ్బంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఫైర్ ఎక్స్‌టింగిషర్లు, కార్బన్ డయాక్సైడ్ సిలిండర్లు, ఇసుక బకెట్లను ఉపయోగించి మంటలను సకాలంలో అదుపులోకి తెచ్చారు. బంక్ సిబ్బంది చూపిన ఈ సమయస్ఫూర్తి వల్ల భారీ ప్రాణ, ఆస్తి నష్టం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రాణాలకు తెగించి ధైర్యంగా వ్యవహరించిన సిబ్బందిని స్థానికులు, వాహనదారులు అభినందించారు.



ఓటర్ల ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణకు మీసేవలో ఉచిత సదుపాయం

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణ మున్సిపల్ పరిధి, మండలంలోని అన్ని గ్రామాల ఓటర్లు తమ ఎన్యుమరేషన్ ఫారాలను నమోదు చేసుకోవడానికి మీసేవ కేంద్రాలలో ఉచిత సౌకర్యం కల్పించినట్లు తహసీల్దార్ రాజయ్య వెల్లడించారు. శనివారం ఆయన స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ.. సాంకేతిక పరిజ్ఞానం లేని వారు ఆందోళన చెందకుండా ఉచితంగా మీసేవ కేంద్రాల వద్ద తమ వివరాలను దాఖలు చేయవచ్చని స్పష్టం చేశారు. నెట్ సౌకర్యం ఉన్నవారు ఎన్నికల సంఘం వెబ్‌సైట్ పోర్టల్‌లోకి వెళ్లి మొబైల్ లేదా ఓటరు గుర్తింపు కార్డు నంబర్ ద్వారా సులభంగా లాగిన్ అయి ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చని వివరించారు. ఎవరైనా 2002 ఓటరు జాబితాలో నమోదై ఉంటే, తమ నియోజకవర్గం పేరు, పార్ట్ నంబర్ మరియు సీరియల్ నంబర్ వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఆ జాబితాలో పేరు లేని పక్షంలో, పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ప్రత్యేక ఆప్షన్ ద్వారా తమ తల్లిదండ్రుల లేదా ముఖ్య బంధువుల నాటి వివరాలను శోధించి నమోదు చేయవచ్చని చెప్పారు. అనంతరం తమ ప్రస్తుత నివాస చిరునామా, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలతో పాటు అవసరమైన సర్టిఫికెట్లను జత చేయాలన్నారు. సబ్మిట్ చేసిన తర్వాత స్క్రీన్‌పై వచ్చే రెఫరెన్స్ నంబర్‌ను స్క్రీన్‌షాట్ లేదా ప్రింట్ తీసుకుని జాగ్రత్తగా ఉంచుకోవాలని, నిబంధనల ప్రకారం ఓటర్లు తమ బాధ్యతను పూర్తి చేయాలని తహసీల్దార్ రాజయ్య సూచించారు.

బావిలో మహిళ మృతదేహం కలకలం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడలో అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ముత్తోజు భాగ్య తన ఇంటి ఆవరణలోని బావిలో నీటి కోసం బకెట్ వేయగా, అందులో గుర్తు తెలియని మృతదేహం కనిపించింది. వెంటనే కౌన్సిలర్ భర్త బండ నవీన్‌కు సమాచారం అందించగా, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతురాలిని చింత సునీతగా గుర్తించారు. సునీత మెడకు చీరతో ఉరి వేసిన గుర్తులు ఉండటం, ముఖంపై, పెదవులపై గాయాలు ఉండటంతో ఇది ముమ్మాటికీ హత్యేనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతురాలు గత ఐదేళ్లుగా మోతే కిరణ్‌తో సహజీవనం చేస్తూ అదే ప్రాంతంలో అద్దెకు ఉంటున్నారు. కిరణ్‌తో సునీతకు తరచూ గొడవలు జరిగేవని, ఈ నేపథ్యంలోనే ఆమెను హత్య చేసి బావిలో పడేశారని బండ నవీన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న సిఐ టి. కరుణాకర్ దర్యాప్తు ప్రారంభించగా, ఏసిపి మాధవి ఘటనా స్థలాన్ని పరిశీలించి డాగ్ స్క్వాడ్‌తో విచారణ చేపట్టారు.

ఓటర్లకు అండగా ఉపాధ్యాయులు.. ప్రత్యేక సహాయ కేంద్రం..

ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సుల్తానాబాద్ మండల విద్యాధికారి (ఎంఈఓ) ఆరేపల్లి రాజయ్య ఆధ్వర్యంలో స్థానిక ఉపాధ్యాయులు, ఎంఆర్సీ ఎం.ఆర్.సి సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటర్లకు సేవలందిస్తున్నారు. ఈ మేరకు సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ఎస్ ఐ ఆర్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందిస్తున్నారు.ఈ హెల్ప్‌డెస్క్ ద్వారా ఓటర్లకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడం, దరఖాస్తుల పూరణలో సహాయం చేయడం, అవసరమైన పత్రాలపై సూచనలు ఇవ్వడం, సందేహాలను నివృత్తి చేయడం వంటి సేవలు అందిస్తున్నారు. దీంతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ దరఖాస్తులను పూర్తి చేసుకునే అవకాశం కలుగుతోంది. ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది తమ విధులకు అదనంగా ప్రతిరోజు సాయంత్రం 4.30 గంటల నుంచి 6.30 గంటల వరకు, అలాగే ఆదివారాలు, సాధారణ సెలవు దినాల్లో కూడా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. ప్రజాసేవ పట్ల తమకున్న నిబద్ధతతో ఈ సహాయ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ఓటర్లు ఈ ప్రత్యేక సహాయ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకుని ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య కోరారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కేపీఎస్ విద్యార్థినికి స్వర్ణ పతకం

కోరుట్ల,టౌన్, ప్రభాత వార్త

కోరుట్ల మినీ స్టేడియంలో నేడు నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ (రీశిళి) విద్యార్థులు వివిధ విభాగాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.అండర్14 బాలికల 60 మీటర్ల పరుగుపందెంలో కేపీఎస్ విద్యార్థిని అల్లే హేమ అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించి స్వర్ణ పతకంతో పాటు ప్రశంసా పత్రం అందుకుందిఈ విశిష్ట విజయాన్ని పురస్కరించుకొని కేపీఎస్ వైస్ ప్రిన్సిపాల్ గుజ్జేటి కవిత, కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ విద్యార్థినిని అభినందించి, ఆమె తల్లిదండ్రులను ప్రత్యేకంగా ప్రశంసించారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయ బృందం, పీటీ సర్, పీటీ మేడం విద్యార్థినికి అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.



దర్యాపూర్ మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

ప్రిన్సిపాల్ డా. సంతోష్ కుమార్ కేసరి వెల్లడి

6 నుండి 11వ తరగతి వరకు ప్రవేశాలకు జూలై 13 నుండి అవకాశం

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలంలోని దరియాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో 6వ తరగతి నుండి 11వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి గాను ్రపవేశాలు పొందాలనుకునే ఆసక్తి గల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈనెల 13వ తేదీ సోమవారం నుండి అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా పాఠశాలకు వచ్చి అడ్మిషన్ పొందవచ్చని సూచించారు. కళాశాల, పాఠశాల పరిధిలో సీట్లు చాలా పరిమితంగా ఉన్నందున, అర్హులైన అభ్యర్థులు వీలైనంత త్వరగా వచ్చి తమ ప్రవేశాలను ఖరారు చేసుకోవాలని కోరారు. తమ మోడల్ స్కూల్‌లో అత్యంత అనుభవజ్ఞులైన ప్రభుత్వ ఉపాధ్యాయులతో నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ బోధన అందిస్తున్నామని వివరించారు. దీంతో పాటు విశాలమైన ఆట స్థలం, అత్యాధునిక సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ తరగతులు, గ్రంథాలయం, క్రీడా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థుల సమగ్ర శారీరక, మానసిక అభివృద్ధికి అనుకూలమైన ఉత్తమ విద్యా వాతావరణం ఇక్కడ ఉందని తెలిపారు. కార్పొరేట్ స్థాయి వసతులు కలిగిన ఈ ప్రభుత్వ విద్యాసంస్థలో లభించే సువర్ణావకాశాన్ని ముత్తారం, మంథని ప్రాంతాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆలస్యం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ విజ్ఞప్తి చేశారు.

కోరుట్ల బీజేపీకి భారీ షాక్..

సీనియర్ నేత డాక్టర్ రఘు రాజీనామా

ప్రాథమిక సభ్యత్వానికి గుడ్‌బై..

కార్యకర్తల సేవలు మరువలేనివన్న లేఖ..

కవిత టిఆర్ఎస్ పార్టీ లో చేరనున్నారా...!

నియోజకవర్గంలోని రాజకీయ వర్గాల్లో చర్చ



విద్యార్థులకు సౌకర్యాల కల్పనకు కృషి

సర్పంచ్ గూడూరు తిరుపతి.



మెట్‌పల్లి,ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని సర్పంచ్ గూడూరు తిరుపతి అన్నారు. మండలంలోని వెల్లుల్ల గ్రామ పరిధిలో మాశాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వంట గది(కిచెన్ షెడ్)ని గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి, మండల విద్యాధికారిని కొండ కనకతార శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలల్లో అనేక మోళిక వసతులు కల్పిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ రాజశేఖర రెడ్డి, స్థానిక వార్డు సభ్యులు రాజరెడ్డి,పాఠశాల ప్రధానో పాధ్యాయులు గంగ ప్రసాద్,పంచాయతీ ఈఒ నారాయణ,సిఆర్పి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త : కోరుట్ల నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకుడు, నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ డాక్టర్ రఘు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి శనివారం రాజీనామా చేశారు. ఈ మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుడికి అధికారికంగా రాజీనామా లేఖను పంపించారు. కోరుట్ల నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు పొందిన డాక్టర్ రఘు రాజీనామా రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. డాక్టర్ రఘు తన రాజీనామా లేఖలో పార్టీతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీలో కొనసాగిన కాలంలో తనపై విశ్వాసం ఉంచి వివిధ బాధ్యతలు అప్పగించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన ప్రతి అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించి, అప్పగించిన ప్రతి పనిని నిబద్ధతతో నిర్వహించానని పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి తాను నిరంతరం శ్రమించానని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించానని లేఖలో తెలిపారు. ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా త్రికరణ శుద్ధితో పనిచేశానని, పార్టీ అభివృద్ధే తన ప్రధాన ధ్యేయంగా భావించానని పేర్కొన్నారు. తన రాజకీయ ప్రయాణంలో అత్యంత విలువైన బలం కార్యకర్తలేనని డాక్టర్ రఘు స్పష్టం చేశారు. కోరుట్ల నియోజకవర్గంలోని ప్రతి బీజేపీ కార్యకర్త తనకు అందించిన సహకారం, అభిమానాన్ని జీవితాంతం మరువలేనని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారితో తన అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని పేర్కొన్నారు. అయితే, రాజీనామా నిర్ణయం వెనుక ఉన్న కారణాలను డాక్టర్ రఘు ఎక్కడా వెల్లడించలేదు. ఎలాంటి ఆరోపణలు చేయకుండా, ఎలాంటి అసంతృప్తిని ప్రస్తావించకుండా కేవలం రాజీనామా విషయాన్నే అధికారికంగా తెలియజేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. దీంతో ఆయన తదుపరి రాజకీయ అడుగు ఏమిటన్నదానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ఇప్పటివరకు ఆయన నుంచి ఈ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కోరుట్ల నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ గుర్తింపు పొందిన డాక్టర్ రఘు రాజీనామా బీజేపీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. స్థానిక స్థాయిలో పార్టీ క్యాడర్‌పై ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై రాజకీయ విశ్లేషకులు చర్చిస్తున్నారు. రాబోయే స్థానిక ఎన్నికలు, నియోజకవర్గ రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకున్నదని అభిప్రాయపడుతున్నారు. డాక్టర్ రఘు రాజీనామా అనంతరం బీజేపీ జిల్లా నాయకత్వం నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది. అలాగే ఆయన భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ఏమిటి, ఏదైనా ఇతర రాజకీయ పార్టీ వైపు అడుగులు వేస్తారా లేదా సామాజిక సేవకే పరిమితమవుతారా అన్న అంశాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం మాత్రం ఆయన రాజీనామా కోరుట్ల నియోజకవర్గ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు

- మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మెట్ పల్లి పట్టణంలో ముందస్తు చర్యలను చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. 6వ,15వ వార్డుల లో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి శనివారం విస్తృతంగా పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నీరు నిల్వ ఉన్న గుంతల్లో ఆయిల్ బాల్స్ వేసి దోమల లార్వా నిర్మూలన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ, వర్షాకాలంలో డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించకుండా మున్సిపాలిటీ అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందన్నారు. మురికి కాలువలు లేని ప్రాంతాల్లో, వర్షపు నీరు నిలిచే గుంతల్లో ఆయిల్ బాల్స్ వేస్తున్నామని, అలాగే అన్ని వార్డుల్లో యాంటీ లార్వా స్ప్రేయింగ్, ఫాగింగ్ కార్యక్రమాలను ప్రతిరోజూ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టూ నీరు నిల్వ కాకుండా చూసుకోవాలని చైర్మన్ సూచించారు. కూలర్లు, కుండీలు, డ్రమ్‌లు వంటి పాత్రల్లో నిల్వ నీటిని ప్రతి రెండు రోజులకు ఒకసారి తొలగించాలని కోరారు. ఇంటి చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకే అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి జ్వరాల సర్వే నిర్వహిస్తున్నారని, అన్ని వార్డుల్లో మురికి కాలువలపై బ్లీచింగ్ పౌడర్ చల్లే కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ప్రజల సహకారంతోనే సీజనల్ వ్యాధులను సమర్థవంతంగా అరికట్ట గలమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరిగెల రాకేష్, బంగారు కాళ్ల కిషోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ముజీబ్, వైద్య సిబ్బంది జగన్నాథం, శారద, ఆశా వర్కర్లు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త



ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం మెట్‌పల్లి పట్టణంలో బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయ కులకు అన్నదానం నిర్వ హించగా, పలువురు పార్టీ కార్యకర్తలు, అభి మానులు స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ, బండి సంజయ్ ప్రజాసేవకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడని కొనియాడారు. . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బొడ్ల రమేష్, అరిగెల అనూష-రాకేష్, అరిసె వనజ-మురళి, ఇల్లెందుల కృష్ణమాచారి, ఇల్లెందుల రమేష్, తోకల సత్యనారాయణతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వెల్లుల్ల విద్యార్థిని

విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే సంజయ్.



మెట్‌పల్లి, ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని వెల్లుల్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మోక్ష ఎంపికవగా.. కోరుట్ల మినీ స్టేడియం లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శనివారం సత్కరించారు.ఈనెల18న మెదక్ లోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరుగనున్న 4 వ తెలంగాణ రాష్ట్ర మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ మీట్ లో జగిత్యాల జిల్లా నుండి పాల్గొనుటకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోరుట్ల లోని మినీ స్టేడియంలో వివిధ విభాగాలలో సెలక్షన్స్ నిర్వహించగా.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లుల్ల విద్యార్థిని మోక్ష 1000 మీటర్ పరుగు పందెం లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి కి ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సౌకర్యాల కల్పనకు కృషి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని సర్పంచ్ గూడూరు తిరుపతి అన్నారు. మండలంలోని వెల్లుల్ల గ్రామ పరిధిలో మాశాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వంట గది(కిచెన్ షెడ్)ని గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి, మండల విద్యాధికారిని కొండ కనకతార శనివారం ప్రారంభించారు ఈసందర్భంగా సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలల్లో అనేక మోళిక వసతులు కల్పిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ రాజశేఖరరెడ్డి,స్థానిక వార్డు సభ్యులు రాజరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగ ప్రసాద్,పంచాయతీ ఈఒ నారాయణ,సిఆర్పి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వయోవృద్ధశ్రమంలో కొండూరి బర్త్ డే వేడుకలు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి లోని ప్రభుత్వ వయోవృద్ధాశ్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కొండూరి బర్త్ డే సందర్భంగా వృద్ధులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా బి ఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ రవీందర్రావు నిండు, నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి రాజకీయంగా మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో సహకార సంఘాలను బలోపేతం చేస్తూ దేశంలోనే గుర్తింపు వచ్చేలా కృషి చేసిన నాయకుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజాబింకర్ రాజన్న, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పూర్మనీ రాజశేఖర్ రెడ్డి,నాయకులు సిలివేరి చిరంజీవి,సురభి నవీన్ రావ్,శ్యాగ దేవేందర్, ఇమ్మానినేని అమర్రావు,శ్రీకాంత్ రెడ్డి,బండి దేవేందర్, మోత మహేష్,మీసాల కృష్ణ,ఆత్మకూరి అనిల్, ముత్యం రెడ్డి,అల్వాల సాయిరాం,నరేష్, నాగేశ్వరరావు,జీవన్,సురేష్, కందుకూరు రామ గౌడ్,భాస్కర్,తిరుపతి,బాబు తదితరులు పాల్గొన్నారు.

రామమందిరంలో చోరీలకు నిరసనగా "వీహెచ్" మౌనదీక్ష

ఇల్లంతకుంట: ప్రభాతవార్త



అయోధ్య రామమందిరంలో జరిగిన విరాళాల చోరీ వ్యవహారానికి కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యవహించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు శనివారం మౌన దీక్ష చేపట్టారు.మండలం రామోజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో వీహెచ్ మౌన దీక్షకు పూనుకోగా,స్థానికఎమ్మెల్యే,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ,విప్ ఆది శ్రీనివాస్ లు సంఘీభావం తెలిపారు.వారు మాట్లాడుతూ రాముడి పేరుతో భక్తుల నుంచి వసూలు చేసిన కోట్లాది రూపాయల విరాళాలు స్వాహా చేయడం,భక్తుల మనోభావాలను దెబ్బతీసినట్లు అని విమర్శించారు.రామనామాన్ని నిత్యం స్మరించే కమలనాథులు రామ మందిరంలోజరిగిన చోరీలపై చోద్యం చూడటం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు.కోట్లాది హిందువుల ఆత్మగౌరవానికి, విశ్వాసానికి సంబంధించిన అంశమని,అలాంటి పవిత్ర కార్యక్రమంలో జరిగిన భారీ అవినీతిని కేంద్ర ప్రభుత్వం,బీజేపీ నాయకత్వం దాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించడం సిగ్గుచేటని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ మతాలకు,విశ్వాసాలకు వ్యతిరేకం కాదని,మతం పేరుతో జరిగే దోపిడీని,మోసాన్ని కాంగ్రెస్ పార్టీ సహించబోదని స్పష్టం చేశారు.రాముడి పేరును రాజకీయాలకు,దోపిడీకి ఉపయోగించడం కమలనాథులకు క్షంతవ్యం కాదని ఆయన పేర్కొన్నారు.కేంద్రం వెంటనే స్పందించి విరాళాల లెక్కలను బహిర్గతం చేయాలని,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,చైతన్య మహేందర్ రెడ్డి,పార్టీ నాయకులు వూట్కూరి వెంకటరమణారెడ్డి,గడ్డం నర్సయ్య,అలువాల కోటి,వసుల వెంకటి,వివిధ గ్రామాల సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలో నేతన్న విగ్రహం ఎదుట బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బండి సంజయ్ ఒక సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రయాణం ప్రారంభించి నేడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఎదగడం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కోకన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రాజా సింగ్, జిల్లా కార్యదర్శి సురేందర్, జిల్లా కోశాధికారి రామలింగారెడ్డి, జిల్లా ఆఫీస్ ఇంచార్జ్ భాగయ్య, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అన్నపూర్ణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి జలపతి , జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఉడుగుల యాదగిరి ఎస్టి మోర్చా అధ్యక్షులు కిరణ్ నాయక్ , సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ , వైశాలి, సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్లు కొండ వర్షిని, మెరుగు మంజుల, ఉరవకొండ లక్ష్మీ , సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోపాల్ కుటుంబానికి అండగా ఉంటా

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన యాదవ సంగం మాజీ అధ్యక్షుడు,గంధం గోపాల్ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోపాల్ మృతి బాధాకరమని పేర్కొంటూ,ఆయన కుటుంబానికి కేటీఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతుడు గోపాల్ కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.1 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు బీఆర్ఎస్ నాయకులు మాట్ల మధు,మీసాల కృష్ణ లు పేర్కొన్నారు.గోపాల్ ఆత్మకు శాంతి చేకూరాలని,ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కేటీఆర్ ఆకాంక్షించినట్లు తెలిపారు.గోపాల్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు మాట్ల మధు, కృష్ణ, బండి దేవేందర్ యాదవ్,బొడ్డు శ్రీధర్ తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ పక్షాన కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు..

అస్తి కోసం మేనమామ దారుణ హత్య.



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

పాత కక్షతో పాటు ఆస్తి కోసం సొంత మేనమామను దారుణంగా హత్య చేసిన నిందితుడిని సిరిసిల్ల పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. వేములవాడకు చెందిన పుప్పాల శ్రీకాంత్ (35) మద్యానికి బానిసయ్యాడు. డబ్బుల కోసం తల్లిని తరచూ వేధిస్తుండగా, ఐదు నెలల క్రితం మేనమామ రాగుల ఎల్లయ్య అతడిని తీవ్రంగా మందలించాడు. అప్పటినుండి ఎల్లయ్యపై కక్ష పెంచుకున్న శ్రీకాంత్.. భార్యాపిల్లలు లేకుండా ఒంటరిగా ఉంటున్న అతడిని చంపి ఇంటిని కాజేయాలని పథకం పన్నాడు. ఈ క్రమంలో ఈ నెల 4న సిరిసిల్ల మార్కెట్‌లో కనిపించిన ఎల్లయ్యను పెద్దూరు శివారుకు తీసుకెళ్లి మద్యం తాగించాడు. మత్తులోకి జారుకున్నాక గొంతు నులిమి, బండరాయితో తలపై బలంగా మోది దారుణంగా హత్య చేశాడు. ఎల్లయ్య అదృశ్యంపై బంధువుల ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం చేశారు. హైదరాబాద్ పారిపోయేందుకు యత్నిస్తుండగా ఎల్లమ్మ చౌక్ వద్ద నిందితుడు శ్రీకాంత్‌ను పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి బైక్, హత్యకు వాడిన బండరాయిని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

సిరిసిల్ల వార్త

నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప సంక్షేమ పథకమని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దేవరాజు అందజేశారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో మేలు చేకూరుస్తుందని కొనియాడారు. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తూ, పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. అనవేణి మనీషకు 60,000 రూపాయలు, మెరుపుల నరేష్‌కు 45,000 రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర నిర్మల, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొలనూరి రమాదేవి, సిరిసిల్ల కాంగ్రెస్ చేనేత సెల్ టౌన్ అధ్యక్షులు బాలరాజ్, వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, కోడం నాగభూషణం, కత్తెరపాక ఎల్లయ్య, కోలకని రాజేశం, అనవేని మల్లేశం,తడుక వెంకటేశంనర్మేట సురేష్, సదుల గంగాధర్, ఎండి కలీం, అబ్బగోని లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడ్డ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశము శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎల్లవేళలా అండగా నిలుస్తుంది అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎన్నో చేపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ మారుతిరెడ్డి, ఆర్ ఐ ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, మార్కెట్ కమిటీ సభ్యులు ఎండి ఆజాం, వంగ రాజరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వంగ గోపాల్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, నాయకులు కుకునూరు రాయనర్సు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎలుక రాజు, పెద్దూరు గణేష్ గౌడ్, మేడ కుమార్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన బిజెపి నాయకులు ముందుగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జన్మదినం పురస్కరించుకొని ప్రధాన రహదారిలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, ధార్మిక సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ, మైనార్టీ మోర్చా సెల్ అధ్యక్షులు వజీత్ హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, కార్యదర్శులు రాజు, స్వామి, నాగరాజు గౌడ్, దేవేందర్ యాదవ్, నాయకులు బండ దేవయ్య, సర్వోత్తమ్, గంట అశోక్, గౌడ్ కిషన్ రావు, కృష్ణ కాంత్ యాదవ్, తిరుపతి లతోపాటు పలువురు పాల్గొన్నారు

నేడు కేంద్రీయ విద్యాలయం భూమి పూజ

ఎంపీ అరవింద్ త్వరగా భవన నిర్మాణం చేపట్టాలి

కెవి ఏర్పాటు లో ఇప్పటికే ఆలస్యం జరిగింది

ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నేను కేంద్రీయ విద్యాలయానికి భూమి పూజ చేస్తున్నట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల మోతే రోడ్డు జిల్లా పార్టీ కార్యాలయం లో శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూకేంద్రీయ విద్యాలయం ఏర్పాటు గురించి గత 8నెలలుగా కృషి చేస్తున్న.కొంత ఆలస్యం అయిందివాళంతరి అనేది అటానమస్ సంస్థ వాటర్ అండ్ ల్యాండ్ రీసెర్చ్ సంస్థ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహజ వ్యవసాయం పై దృష్టి సారించాయి.అందువల్ల కెవి కి కొంత స్థలం కేటాయింపు విషయం లో ఆలస్యం అయింది.వాలాంతరి లో శాస్త్రవేత్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.కేంద్రీయ విద్యాలయం తో పాటు ఇంటిగ్రేటెడ్ స్కూల్ కి కూడా తక్కువ స్థలం కేటాయించారు గమనించాలి. అన్నారు భారత దేశంలో దాదాపు అన్ని జిల్లాలకు కేంద్రీయ విద్యాలయలు ఇప్పటికే మంజూరు అయ్యాయి అన్నారు కేంద్రీయ విద్యాలయం సీబీ ఎస్ సి స్కూల్ మాత్రమే అని,కొందరు కేంద్రీయ విశ్వ విద్యాలయం గా మాట్లాడడం విడ్డూరంగా ఉంది అన్నారు.అరవింద్ ఎంపీ గా గెలిచిన 7సం,లకు మంజూరు అయింది అన్నారు జగిత్యాలకు నవోదయ మంజూరు చేయాలని కోరాను.కోరుట్ల లో ఏర్పాటు చేశారు అన్నారు కేవీ డిప్యూటీ డైరెక్టర్, డి ఇ ఓ కలెక్టర్ ,కేవీ కరీంనగర్ ప్రిన్సిపల్ వచ్చి పాత ఎస్పీ కార్యాలయం లో నిర్వహణకు ఆమోదం తెలిపారు.6 నెలల క్రితం భవనం కేటాయించడం జరిగింది అన్నారు చల్గల్ లో 5ఎకరాల భూమికి కలెక్టర్ అడ్వాన్స్ పోసిషన్ ఇచ్చారు.పూర్తి స్థాయి లో కేంద్రీయ విద్యాలయం కేటాయింపులకు మాత్రం క్యాబినెట్ ఆమోదం కావాలని తెలిపి ,మంత్రి లక్ష్మణ్ కుమార్ కూడా క్యాబినెట్ లో ఆమోదం కోసం ప్రయత్నం చేయడం తో ఆదివారం భూమిపూజ చేస్తున్నాం అన్నారు.కేంద్రీయ విద్యాలయం కోసం నేను చేసిన ప్రయత్నం ఆధారాలతో సహా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు.కొందరు పోరాటం చేశాం అనడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు కేంద్రీయ విద్యాలయం భవనం త్వరగా పూర్తి చేయటానికి ఎంపీ కృషి చేయాలని,రెగ్యులర్ సిబ్బంది బోధించేలా చొరవ తీసుకోవాలని అన్నారు.మంత్రులు,ఎంపీ తో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు..రేపటి భూమిపూజ గురించి మంత్రి ఎంపీ తో మాట్లాడడం జరిగింది అన్నారు అభివ్రుద్ధి పనుల విషయంలో నాకు ఎలాంటి బెషజాలాలు లేవని అన్నారు.విద్యార్థుల కు నాణ్యమైన విద్య బోధన ముఖ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య,మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ , ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,గోలి శ్రీనివాస్ ,మాజీ టిపిసిసి సెక్రటరీ బండ శంకర్,పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,మాజీ ఏఎంసి చైర్మెన్ దామోదర్ రావు,మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, సెల్ మైనార్టీ నాయకులు చాంద్ పాషా,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్,జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్ ,కౌన్సిలర్ లు పంబాల సుజాత రాము,దయల చంద్రకళ శంకర్,పిట్ట ధర్మరాజు, చీటి లక్ష్మీనారాయణ,కమాల్,క్యాదసు నవీన్ ,రేపల్లె హరి కృష్ణ ,రౌతు గంగాధర్,కుసరి అనిల్,యూత్ నాయకులు కత్రోజ్ గిరి ,శరత్ రావు,ములసపు మహేష్,సురేష్, శ్రీరామ్ బిక్షపతి,పట్టణ యూత్ అధ్యక్షులు దయాళ శరత్, పుల్ల గట్టు రాజ్,రహీం,శాంతపు రావు,రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ చిగురుమామిడి మండల పార్టీ అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో పేషంట్స్ లకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లడుతు బండి సంజయ్ కుమార్ పేద ప్రజలకోసం, కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధి కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, సామాన్య కార్యకర్త నుండి ఈరోజు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి గా ఎంతో కష్టపడి ఎదిగిన తీరు బీజేపీ కార్యకర్తలకు ఆదర్శమని తెలియజేశారు.బండి సంజయ్ కుమార్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకొని నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించి పేద ప్రజలకోసం సేవ చేయాలని కోరుకుంటూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళీ మనోహర్, సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పైడిపేల్లి శ్రీనివాస్, అచ్చ రవీందర్, ముంజ చంద్రయ్య, బుద్ధరి మహేందర్, కంది శంకర్ బుర్ర శ్రీనివాస్, భీమర లక్ష్మణ్, శ్యామకూర మోహన్ రెడ్డి, గొల్లపెల్లి సదా చారి తదితరులు పాల్గొన్నారు.

జోయాలుక్కాస్ బిగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ కమ్ సేల్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త



జగిత్యాల పట్టణంలోని స్థానిక విరూపాక్షి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన జోయాలుక్కాస్ బిగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ కమ్ సేల్ ను జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన బంగారం, వజ్రాభరణాలు మరియు విభిన్న డిజైన్లను ఒకేచోట అందుబాటులోకి తీసుకువచ్చే ఇటువంటి ఎగ్జిబిషన్లు ఎంతో ఉపయోగకరమని అన్నారు. వ్యాపార సంస్థలు జగిత్యాలలో ఇలాంటి ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించడం స్థానిక వాణిజ్యాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.అనంతరం చైర్‌పర్సన్ ఎగ్జిబిషన్‌లోని వివిధ ఆభరణాల విభాగాలను సందర్శించి, నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దయాల చంద్రకళ శంకర్, పంబాల సుజాత రాము, అరవ లక్ష్మీ, ప్రశాంత్ రావు, కూతురు రాజేష్ నాయకులు గాజుల రాజేందర్, జోయాలుక్కాస్ ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు వినియోగదారులు పాల్గొన్నారు

దేవాలయాల నిర్మాణానికి రూ.20 వేల విరాళం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న రెండు దేవాలయాల అభివృద్ధికి సామాజిక వేత్త తూడి లచ్చయ్య (లచ్చన్న) తన వంతు సహాయంగా మొత్తం రూ.20,000 విరాళం అందించి ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి రూ.10,000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముదిరాజ్ సంగం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న పోచమ్మ దేవాలయం భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తూడి లచ్చయ్య ఆలయ నిర్మాణం కోసం మరో రూ.10,000 విరాళాన్ని అందజేశారు. సమాజ సేవ పట్ల ఆయన చూపుతున్న అంకితభావాన్ని కొనియాడుతూ ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. రేణుక ఎల్లమ్మ దేవాలయ కార్యక్రమంలో కోలకాని లక్ష్మీపతి, కొలకాని రమేష్, కోలకాని రాజు, ఇరికి ప్రసాద్, కోలకాని శ్రీనివాస్, కోలకాని వెంకటేష్, ఇరికి మహేష్ లు, పోచమ్మ దేవాలయ భూమిపూజ కార్యక్రమంలో దొంతరవేణి దేవయ్య, బొజ్జ నర్సయ్య, రాయణవేణి లచ్చయ్య, గరిగంటి గంగరాజం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని, దేవాలయాల నిర్మాణం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.





ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



జగిత్యాల పట్టణంలోని స్థానిక దేవిశ్రీ గార్డెన్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను జగిత్యాల బీజేపీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, బండి సంజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశాభివృద్ధి, జాతీయవాద భావజాలం, ప్రజాసేవ పట్ల ఆయన చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు మరెన్నో సంవత్సరాలు సేవలందించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఎ సి స్ రాజు, సిపెల్లి రవీందర్, కౌన్సిలర్ అరవ లక్ష్మి, రగిల్లా సత్యనారాయణ,లింగాంపెట్ శ్రీనివాస్, కొండ లక్ష్మణ్,ఆంకర్ సుధాకర్, చీటీ శేఖర్ రావు,కిషోర్ సింగ్ , బాశెట్టి ప్రభాకర్, కట్ట విజయ్, దువనలెల్లి జ్ఞానేశ్వర్ , లింగాల శ్రీకాంత్ రావు, ఎడమల వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గోగికర్ మహేందర్, గొడిషేల నాగరాజు, బుర్ర ప్రమోద్, సబ్బ దేవరజమ్, కుర్మచలం సతీష్, ఎర్ర శ్రీనివాస్, కృష్ణ, పదం మహేందర్ , బిట్టు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

-జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో నూతనంగా ఏర్పాటు కానున్న కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవన నిర్మాణానికి 2026 జూలై 12వ తేదీ (ఆదివారం) ఉదయం 11.00 గంటలకు చల్‌గల్ గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, తెలిపారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ, దివ్యాంగులు, వృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేయనున్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ మరియు వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్, కోరుట్ల శాసనసభ సభ్యులు సంజయ్ కుమార్ గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు.నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి విశిష్ట అతిథిగా హాజరవుతుండగా, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ గారు కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు దివాకొండ దామోదర్ రావు , పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు జి. వంశీకృష్ణ శాసన మండలి సభ్యులు, శాసన సభ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, కేంద్రీయ విద్యాలయ సంఘటన హైదరాబాద్ రీజియన్ ఉప కమిషనర్ శ్రీ సంతోష్ కుమార్ ఎన్. గారు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొననున్నారు.జిల్లాలో నాణ్యమైన కేంద్ర విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు జగిత్యాల జిల్లా కు ఒక మైలురాయిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మహిళా పోలీస్ స్టేషన్‌లో సీపీ ఆకస్మిక తనిఖీ

బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచన

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

మహిళా పోలీస్ స్టేషన్‌ను సిపి గౌస్ ఆలం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల నిర్వహణ, బాధితులకు అందిస్తున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడిన కమిషనర్ రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. మహిళా పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర, నాణ్యమైన సేవలు అందిస్తూ, సానుభూతితో వ్యవహరించాలని ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న కేసులను సమీక్షించిన ఆయన, వాటి ఆలస్యానికి గల కారణాలను తెలుసుకుని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యత ఆధారంగా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, మహిళా బాధితులకు భూమిక ద్వారా అందిస్తున్న కౌన్సిలింగ్



సేవలపై ఆరా తీసిన పోలీస్ కమిషనర్ బాధితుల సమస్యలను సున్నితంగా పరిష్కరించే దిశగా కౌన్సిలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ తనిఖీలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పుల్లయ్యతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాతవాహనలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి భూమి పూజ



కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

విశ్వవిద్యాలయ క్రీడా రంగాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లే దిశగా ఒక కీలక అడుగు పడిందనీ యూని వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేశ్ కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్ శాతవా హన క్రీడా మైదానంలో సుమారు రూ. 10 కోట్ల అంచనా వ్యయంతో నూత నంగా నిర్మించ తలపెట్టిన సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ (మానవ నిర్మిత కృత్రిమ క్రీడా మార్గం) నిర్మాణ పనులకు ఆచార్య ఉమేశ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. క్రీడా మైదానాన్ని జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్ది క్రీడాకారులకు జాతీయ పోటీలకు సమానమైన ట్రాక్‌పై ప్రాక్టీస్ చేసే అవకాశం కల్పించి గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థులలోని క్రీడా ప్రతిభను పెంచేందుకు ఈ నిర్మాణం చేపట్టానున్నాట్లు పేర్కొన్నారు. ఆచార్య ఉమేశ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు వారికి జాతీయ స్థాయి శిక్షణ అవకాశాలను కల్పించేందుకు ఈ అధునాతన సింథటిక్ ట్రాక్ ఎంతగానో దోహదపడుతుందన్నారు.క్రీడా మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన, బలమైన యువతను దేశానికి అందించవచ్చని పేర్కొన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులకు మెరుగైన శిక్షణా సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా ఈ ప్రణాళిక ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించడానికి, వారి శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు....

మానకొండూర్‌లో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన ప్రదీప్ యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేం ద్రంలోపల్లె మీది చౌరస్తాలో బీజేపీ నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిలుగా బిజెపి జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాపాక ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు. బండి సంజయ్ కుమార్ సారథ్యంలో తెలంగాణలో రాబోయేది బిజెపి సర్కారే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కెల్లేడు సర్పంచ్ ఆడెపు విజయ్, ఉపసర్పంచ్ డోళ్ల సతీష్, ఓ బి సి మోర్చా రాష్ట్ర



నాయకులు అప్పని తిరుపతి, ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణాచారి, సీనియర్ నాయకులు, పోచంపల్లి శ్రీనివాస్, కొండ్రా సురేష్, మడ్డి రాకేష్, మాదాసు కుమార్, మంద శ్రీనివాస్, కత్తి వెంకన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు ముందస్తు వ్యాక్సిన్స్ వేయించాలి

జీఎం పీ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్

జీవాలకు ముందస్తు వ్యాక్సిన్లు వేయించాలి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



వాతావరణ మార్పుల నేపథ్యంలో జీవాలు రోగాల బారిన పడకుండా కాపాడుకునేందుకు పెంపకందారులు ముందస్తుగా వ్యాక్సిన్లు వేయించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ పిలుపునిచ్చారు.శనివారం తిమ్మాపూర్ మండల పరిధిలోని నేదునూర్ గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు వేస్తున్న ఖిబ్లూటంగ్‌ఖి (నీలి నాలుక వ్యాధి) వ్యాక్సినేషన్ ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గొర్రెల మందల వద్దకు వెళ్లి పెంపకందారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుతం సకాలంలో వర్షాలు కురవక, వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల జీవాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, కాబట్టి పెంపకందారులు నిరక్ష ్యం చేయకుండా జీవాల ఆరోగ్య రక్షణకు, వాటి ఎదుగుదలకు తప్పనిసరిగా వ్యాక్సిన్లు వేయించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత వ్యాక్సినేషన్ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నేదునూర్ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం నాయకులు గొర్ల కాపరులు కాల్వ రాజు, కాల్వ అయిలయ్య, కాల్వ కనుకయ్య, కాల్వ సంపత్, అమరగాని రాజయ్య, కాల్వ శ్రీనివాస్, మల్లేత్తుల అజయ్, కాల్వ లోకేష్ యాదవ్ రేణికుంట పశు వైద్య సిబ్బంది కమాలాకర్, మోజేస్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

జిల్లాలో క్రీడా సంస్కృతిని పెంపొందించాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పెంపొందించాల్సిన బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులపై ఉందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో శనివారం నిర్వహించిన స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ అనే కార్యక్రమాన్ని ఆయన వ్యాయామ ఉపాధ్యాయులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్పోర్ట్స్ యూనివర్సిటీలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల,కోచ్‌ల శిక్షణలోనే విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. విద్యార్థుల శారీరక తత్వాన్ని బట్టి వారికి నచ్చే క్రీడాంశాన్ని వ్యాయామ ఉపాధ్యాయులు ఎంపిక చేయాలన్నారు. అలాగే మరో కోచ్ మాట్లాడుతూ పాఠశాలల్లో చిన్నారులకు నిర్వహించవలసిన క్రీడలు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. కార్యక్రమంలో ఫుట్బాల్ కోచ్ రహీం, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆడపు శ్రీనివాస్,ఏ శంకరయ్య, జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి బి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బండి సంజయ్ బర్త్ డే వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజును పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులుసహా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు, వివిధ రాష్ట్రాల నేతలు శుభాకాంక్షలు తెలిపినట్లు కరీంనగర్ ఎంపీ కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం బండి సంజయ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ, మహారాష్ట్ర, బీహార్ ముఖ్యమంత్రులు ఎ.రేవంత్ రెడ్డి, దేవేంద్ర ఫడ్నవీస్, సామ్రాట్ చౌదరి సైతం బండి సంజయ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు.

ఎమ్మెల్యే పరామర్శ

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి అనిల్ కుమార్ తండ్రి మామిడి ప్రకాశం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపా న్ని తెలిపారు. కార్యక్రమం లో నుస్తులాపూర్ సింగిల్ విండో చైర్మన్ మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి తుమ్మనపల్లి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు



జమ్మికుంటలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు

ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు.....

యువ మోర్చా అధ్యక్షుడు తూర్పాటి శంకర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి హనుమాన్ దేవాలయంలో బండి సంజయ్ పేరు మీద అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాంధీ చౌరస్తాలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి



స్వీట్లు పంపిణీ చేశారు, ఓబిసి మోర్చ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు, యువ మోర్చ అధ్యక్షులు తుర్పాటి శంకర్ ఆధ్వర్యంలో 20 మంది యువకులు రక్తదానం చేశారు, ఆబాది జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో కైలాసకొటి గణేష్, పంజాల అనిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఓబిసి జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, కొలకాని రాజకుమారి, గణపతి మాట్లాడుతూ బండి సంజయ్ సాధారణ కుటుంబంలో జన్మించిన చిన్నప్పటినుండె ఆర్ఎస్ఎస్, బిజెపి పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేటర్ గా ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ఎన్నో సార్లు జైలుకు వెళ్ళి ప్రజాభిమానం పొందారని, రెండు సార్లు ఎంపీ గా గెలిచి కేంద్ర మంత్రి గా ఎదిగారని, ఇంకా రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి బండి సంజయ్ కి కొండగట్టు ఆంజనేయస్వామి, అమ్మవార్లు శక్తిని ప్రసాదించాలని మొక్కులు చెల్లించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ గుర్రం కావ్య పరుశురాం, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కైలాసకొటి గణేష్, రాజేష్ ఠాకుర్, అడువాల కుమార్, కేస స్వరూప, నిరూపరాణి, ఆకుల తిరుపతి, పోచయ్య, వొల్లాల సతీష్, రాకేష్ ఠాకూర్, రాయబారపు సురేష్, కొండ్లె నగేష్, అప్పం మధు, శ్రీవర్తి ప్రవీణ్, గట్టు సాయిరాం, బోనగిరి ప్రణిత్, ఉడుగుల మహేందర్, పొనగంటి రవి, అప్పాల రవిందర్, ముకుందా సుధాకర్, సిరియాల విజయ్, యాంసాని సమ్మయ్య, ఇటుకాల స్వరూప, కనుమల్ల లక్షి మ్మ, పనికారి రమేష్, తాటికంటి మల్లేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ చేనేత సహకార సంఘానికి

నూతన అధ్యక్షునిగా బైరి జనార్ధన్ ఏకగ్రీవ ఎన్నిక

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘానికి సంబంధించి నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం ఎన్నికల అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగాయి.ఈ ఎన్నికల్లో సంఘం అధ్యక్ష పదవికి బైరి జనార్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా క్యాతం రవీందర్, కోశాధికారిగా మెండు రాంబాబు కూడా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.సంఘం డైరెక్టర్ పదవులకు గుండేటి సరోజన, తాటిపాముల దేవేంద్ర, చేరాల సారంగం, వలస సదానందం, బైరి సహదేవ్, చేరాల వెంకట్రాజం లు పోటీ లేకుండా ఎన్నికయ్యారు.ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు చేనేత కార్మికులు, పద్మశాలి సంఘ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.నూతనంగా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన బైరి జనార్ధన్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమమే తమ ప్రథమ లక్ష్యమని, సంఘాన్ని మరింత అభివృద్ధి చేసి కార్మికులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు, సబ్సిడీలు, మార్కెటింగ్ సౌకర్యాల కోసం తమ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల పెద్దలు, చేనేత కార్మికులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.



క్రీడా మైదానమే జీవిత పాఠశాల

-- హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

క్రీడా మైదానం కేవలం ఆటలకే పరిమితం కాదు... అది జీవితంలో రాణించడానికి కావలసిన క్రమశిక్షణను, పట్టుదలను నేర్పే ఒక గొప్ప పాఠశాల అని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సిఐ పి. సమ్మయ్య (రణధీర్), జి. మల్లయ్య, జి. మూర్తి, జి. బాలరాజుల స్మారకార్థం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించారు. రెండు జిల్లాల నుండి సుమారు 40 జట్లు



పోటీలో పాల్గొంటుండటం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. నేటి యువత క్రీడల వైపు మళ్లడం ఎంతో అభినందనీయం. క్రీడల్లో గెలుపు కంటే మనం నేర్చుకునే పాఠాలు చాలా ముఖ్యం అని, ఆటల్లో ఓటమి ఎదురైనప్పుడు కుంగిపోకుండా, ఆ ఓటమి నుండే పాఠాలు నేర్చుకుని తిరిగి పుంజుకోవాలనే క్రీడా స్ఫూర్తి ప్రతి విద్యార్థిలో ఉండాలని, ఇదే స్ఫూర్తిని మీరు చదువులోనూ, భవిష్యత్తులో మీరు చేపట్టే వృత్తుల్లోనూ ప్రదర్శిస్తే విజయం మీదే అని తెలిపారు. క్రీడలు మీలో శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా, కష్టకాలంలో నిలబడే మానసిక స్థైర్యాన్ని కూడా ప్రసాదిస్తాయని, నిర్వాహకులు ఇంతటి అద్భుతమైన క్రీడా వేదికను ఏర్పాటు చేయడం ద్వారా యువతకు మంచి దిశానిర్దేశం చేస్తున్నారని ఆమె కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గూడూరు అంజలి, కౌన్సిలర్లు కోయల్కార్ భారతి, సొల్లు సునీత, ఎంఈఓ విడపు శ్రీనివాస్, టోర్నమెంట్ అధ్యక్షులు గంద్ర సమ్మిరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సొల్లు సారయ్య, హుజురాబాద్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మోటం రవీందర్, కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజయ్య, మాడ్రన్ కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రవెల్లి సంపత్ రావు, ఫిజికల్ డైరెక్టర్లు వెంకట్ రెడ్డి, కొన్ని రాజిరెడ్డి, చిరుత శ్రీనివాస్, యేముల రవి కుమార్, రేణుక, భాగ్యలక్ష్మి, కబడ్డీ సీనియర్ క్రీడాకారులు ఆరె తిరుపతి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి మోత్కుపల్లి

జన్మదిన వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగల పెద్దన్న, మాజీ మంత్రి



మోత్కుపల్లి నరసింహులు 72వ జన్మదిన వేడుకలను నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాదిగ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణలో ఉన్న 72 లక్షల మంది మాదిగలకు న్యాయం జరగాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ వారి హక్కుల కోసం నిలబడుతున్న ధీశాలి మోత్కుపల్లి నరసింహులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మొలుగు మైసయ్య, మేకల రవీందర్, తిరుపతి, రామ్ చంద్రమౌళి, శనిగరం భాస్కర్, రామంచ రాకేష్, రామ్ రాజేశ్వర్, వేల్పుల రత్నం, మోరే ప్రవీణ్, కన్నూరి ప్రవీణ్, సరిగముల విజయ్, గురుకుంట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

నాపై దాడికి పాల్పడ్డ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి.

వీణవంక: ప్రభాత వార్త:

నాపై దాడికి పాల్పడ్డ ముగ్గురి వ్యక్తులపై స్థానిక ఎస్సై ఆవుల తిరుపతి చర్యలు తీసుకోవాలని హిమ్మత్ నగర్ వార్డు మెంబర్ బొంతల రవీందర్ కోరాడు.శనివారం వీణవంక మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో హిమ్మత్ నగర్ గ్రామ వార్డు సభ్యుడు బొంతల రవీందర్ మాట్లాడుతూ శుక్రవారం రోజు ఉదయం మీ తమ్ముని పంచాయితీ ఉంది,గ్రామ పంచాయతీ రావాలని మా గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ నాకు ఫోన్ చేయడంతో, అక్కడి చేరుకోగానే అప్పటికే అక్కడ ఉన్న మా గ్రామానికి చెందిన ల కోట వెంకన్న , మ్యాక సంపత్,మ్యాక ప్రభాకర లు నన్ను దుర్భాషలడుతూ , చితక భదారన్నారు.వెంటనే స్థానికి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుని తో పాటు,దాడి పాల్పడ్డ వ్యక్తుల ఫిర్యాదుల మేరకు ఇరువర్గాల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బాధితుడు రవీందర్ కు నేను ఎలాంటి సమాచారమివ్వలేదని గ్రామ సర్పంచ్ వివరించాడు.



ఫోటోగ్రఫీ పోటీల్లో పానగంటి రాజు

అరుదైన ఘనత.....

జాతీయస్థాయి ఎఫ్ఐపీ పోటీల్లో ఒకే సర్క్యూట్‌లో 15 అవార్డులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ పొనగంటి రాజు జాతీయస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ (ఎఫ్ఐపీ) నిర్వహించిన పోటీల్లో ఆయన ఒకే సర్క్యూట్‌లో 2 మెమోరియల్ ట్రోఫీ బెస్ట్ ఎంట్రెంట్ అవార్డులు, 8 బంగారు



పతకాలు, 5 ఎఫ్ఐపీ రిబ్బన్లు సాధించి మొత్తం 15 అవార్డులు కైవసం చేసుకున్నారు. ఒకే సర్క్యూట్‌లో ఇన్ని అవార్డులు సాధించడం అరుదైన ఘనతగా ఫోటోగ్రఫీ వర్గాలు కొనియాడుతున్నాయి. ఈ విజయంతో జమ్మికుంటకు మరోసారి జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది.

శ్రీ సాయి ఆశ్రమంలో ఘనంగా కేంద్ర మంత్రి

బండి సంజయ్ జన్మదిన వేడుకలు.....

విశ్వేశ్వరస్వామి ఆలయంలో పేదలకు అన్నదానం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతీ నగర్ లో గల శ్రీ సాయి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో శనివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనాథ పిల్లలకు అన్న ప్రసాద వితరణ చేసి కేక్ లు, సీట్లు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ విశ్వేశ్వరస్వామి (బొమ్మల గుడి) దేవాలయంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాచనపల్లి గ్రామ ఉపసర్పంచ్ దొంతరవేన రమేష్ యాదవ్, అంకుషాపూర్ సర్పంచ్ కవిడె కుమార్,చేన్నవేన చంద్రమోళి వెంగళ లింగమూర్తి, భీమ్ల కిషన్ రావు, శెట్టి హరీష్, మీరు శ్రీనివాస్, వేల్పుల మదనయ్య కాసర్ల బాలరాజ్ వోల్లాల సాంబయ్య లింగాల రమేష్ మేకల సారయ్య రామోజీ మహేందర్ పొల్లూరి రాకేష్, ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి అభివృద్ధి పనుల్లో నాణ్యతే ప్రమాణం

ఫోర్‌క్లెయిన్ నుంచి ఎల్‌బీనగర్ వరకు విస్తృతంగా పరిశీలించిన

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

స్మశానవాటికలు, రహదారులు, ఎస్‌టీపీ పనులను త్వరగా

పూర్తి చేయాలని ఆదేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని పరిధిలో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల అమలు తీరు, నాణ్యత, పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ముందుగా ఫోర్‌క్లెయిన్ ప్రాంతంలోని హిందూ, ముస్లిం, క్రైస్తవుల స్మశానవాటికల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని వసతులు కల్పించేలా నిర్మాణ పనులు చేపట్టాలని, ప్రతి అంశంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆ తర్వాత ఎల్‌బీనగర్, జవహర్‌నగర్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న రహదారులను పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని,



ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్మాణ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గోదావరి తీరంలో ఏర్పాటు చేస్తున్న ఆధునిక శవదహన కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, ప్రజలకు గౌరవప్రదమైన అంత్యక్రియల సేవలు అందించేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతి, సాంకేతిక అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పూర్తయితే నగర పారిశుద్ధ్య వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, ఆర్జీ1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, సింగరేణి అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన కోర్టు భవనానికి రూ.17 కోట్ల నిధులు

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు బార్ అసోసియేషన్

ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాత వార్త:

శారదానగర్‌లో నిర్మాణంలో నిలిచిపోయిన నూతన కోర్టు భవనానికి రూ.17 కోట్ల నిధులు మంజూరయ్యేలా కృషి చేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌ను గోదావరిఖని బార్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, శారదానగర్‌లో ఆరు కోర్టు హాళ్లు, ఆరు న్యాయమూర్తుల నివాస భవనాల నిర్మాణం నిధుల కొరతతో నిలిచిపోయిందన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుంచి రూ.17 కోట్ల నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. దీంతో న్యాయవాదులు, న్యాయ సేవలు పొందే ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగనుందని



తెలిపారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, కోర్టు భవన నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. న్యాయ వ్యవస్థకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్మూరి అమరేందర్ రావు, ప్రధాన కార్యదర్శి గుజ్జేటి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు కుడిది వెంకటేష్, జాయింట్ సెక్రటరీ ముచ్చకుర్తి కుమార్‌తో పాటు గజ్జెల ప్రసన్న, అసంపల్లి రవీందర్, ముక్కెర అంజలి, జాగిరి రాజయ్య, జవ్వాజి శ్రీనివాస్, చెలికల పద్మజ, ఎం.డి. షానవాజ్ ఖాన్, చిదురాల రమేష్, దాట్ల కిరణ్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

పోలింగ్ బూత్ 47లో ఓటరు దరఖాస్తు ఫారం సమర్పించిన

తాళ్ల కళ్యాణ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి నియోజకవర్గంలో ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తాళ్ల కళ్యాణ్ కోరారు. శనివారం ఆయన స్థానిక పోలింగ్ బూత్ నెంబర్ 47 పరిధిలోని ప్రత్యేక కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ, ఎన్నికల విభాగం సిబ్బందిని కలిసి సవరణల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత ఓటరు నమోదు దరఖాస్తు ఫారాన్ని బూత్ అధికారులకు సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఎంతో ముఖ్యమైనదని, జాబితాలో పేర్ల నమోదుతో పాటు మార్పులు చేర్పులు ఉంటే వెంటనే



బీఎలఓల ద్వారా సరిచేసుకోవాలన్నారు. ఓటర్ల నమోదు కోసం ప్రతి ఇంటికి వస్తూ విజ్ఞప్తి చేస్తున్న బూత్ స్థాయి అధికారులకు, సహాయక సిబ్బందికి స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రేపటి సమాజ స్థాపనలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు భారీగా తరలిరావాలి

బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు

కందుల సంధ్యారాణి పిలుపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సింగరేణికి తాడిచెర్ల బొగ్గు బ్లాకుల కేటాయింపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు భారీగా తరలిరావాలని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మంగళవారం రామగుండం రీజియన్‌కు విచ్చేసి సింగరేణి కార్మికులను కలిసి శుభాకాంక్షలు తెలియజేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సింగరేణి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలకాలని ఆమె పిలుపునిచ్చారు. తాడిచెర్ల బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించడం వల్ల సంస్థ భవిష్యత్తు మరింత బలోపేతం



కావడంతో పాటు వేలాది మంది కార్మికుల ఉపాధికి భరోసా లభిస్తుందని సంధ్యా రాణి పేర్కొన్నారు. ఈ కీలక నిర్ణయం కోసం కృషి చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సింగరేణి కార్మికులు తమ కృతజ్ఞతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి అభివృద్ధి, బొగ్గు ఉత్పత్తి పెంపు, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు మద్దతుగా ప్రతి కార్మికుడు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కందుల సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు.

పెద్దపల్లి వార్త

ఓదెలలో ఎస్బిఐ బ్యాంకింగ్ సేవలు ప్రారంభం

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) శాఖను శనివారం పూజా కార్యక్రమాల మధ్య ఘనంగా ప్రారంభించారు. సోమవారం నుంచి బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ భాస్కర్ గొల్ల మాట్లాడుతూ ఓదెలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఎస్‌బీఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్త పొదుపు ఖాతాల ప్రారంభం, వివిధ రకాల రుణాలు, డిపాజిట్ పథకాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు తదితర అన్ని బ్యాంకింగ్ సేవలు ఈ శాఖ ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపారు అలాగే బ్యాంకు సేవలకు అనుగుణంగా బిల్డింగ్ నిర్మాణాన్ని ప్రత్యేక శ్రద్ధతో సమయానికి పూర్తిచేసిన స్థానిక సర్పంచ్ సతీష్ ను అభినందించారుఅనంతరం గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాట్లాడుతూ, ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందన్నారు. ఎస్బిఐ బ్యాంకు ఓదెలకు రావటానికి యువత కృషి ఎంతగానో ఉందని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు మండల కేంద్రంలోఎస్‌బీఐ శాఖ ఏర్పాటుతో ప్రజలు బ్యాంకింగ్ అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, మండల ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో శాఖ మేనేజర్ భాస్కర్ గొల్ల, క్యాషియర్ క్రాంతి, సపోర్ట్ స్టాఫ్ సంపత్, రమణ, గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, వార్డు సభ్యులు కొండ్ర లక్ష్మణ్, దూలం సదానందం, గడి గొప్పుల సంతోష్, తాటికొండ వెంకటేశ్వర్లు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కేలో ఇండియా కేంద్రానికి గుర్తింపు తీసుకురావాలి

క్రీడాకారులకు దిశానిర్దేశం చేసిన డీవైఎస్‌వో అక్కపాక సురేష్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



కేలో ఇండియా ఖోఖో సెంటర్‌కు మంచి గుర్తింపు తీసుకురావడానికి ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో శ్రమించాలని డీవైఎస్‌వో అక్కపాక సురేష్ సూచించారు. శనివారం సుల్తానాబాద్‌లోని కేలో ఇండియా ఖోఖో కేంద్రాన్ని సందర్శించిన ఆయన క్రీడాకారుల సాధనను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం ప్రతిరోజూ క్రమం తప్పకుండా సాధన చేయాలని, కష్టపడి శిక్షణ పొందితే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి క్రీడాకారుడు పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావడంతో పాటు కేలో ఇండియా ఖోఖో కేంద్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పేట కార్యదర్శి దాసరి రమేష్, మండల కార్యదర్శి ప్రణయ్, కేలో ఇండియా ఖోఖో కోచ్ గెల్లు మధుకర్ యాదవ్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్నికి సర్పంచ్ ఆర్థిక సహాయం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని శంషాబాద్ గ్రామంలో బాకారపు మల్లయ్య మృతి చెందాడు. శనివారం గ్రామ సర్పంచ్ మెరుగు కళావతి సంపత్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎన్నికల గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ కళావతి సంపత్ మృతుడి కుటుంబానికి దహన సంస్కారాలకు రూ. 3016 / రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



యువత భవిష్యత్తులో గొప్ప నాయకులుగా ఎదగాలి

అందుకు యువజన కాంగ్రెస్ చక్కని వేదిక

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి.ప్రభాతవార్త: యువకులకు యువజన కాంగ్రెస్ లో పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావించాలని, భవిష్యత్తులో గొప్ప నాయకులుగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ చక్కని వేదికగా ఉపయోగపడుతుందని అసెంబ్లీ దళిత కమిటీ చైర్మన్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా నూనె శేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్లన్న పల్లె గ్రామానికి చెందిన బండారి రాజేష్ లను నియమిస్తూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియామక పత్రాలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మండలంలో యువకులను కాంగ్రెస్ పార్టీకి సిద్ధాంతా లకు దగ్గరగా చేసి పార్టీ పటిష్టత కోసం కృషి చేసేలా ముందుకు సాగాలని కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, నియోజకవర్గ అధ్యక్షులు వెలమ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు నల్లాల అఖిల్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్లు గుర్రం సుజిత్ రెడ్డి, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్ద తిరుపతి, పిట్టల వెంకటేష్, నాయకులు వడ్లూరి శ్రీనివాస్, గుర్రం రమేష్, సువిన్ యాదవ్, జక్కుల అనిల్, కడారి శంకర్, నేర్మట్ల మల్లేశం తాళ్ల పెళ్లి చత్రపతి శ్రీనివాస్, మహేష్ ని మల్లేశం, పెద్ది రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన ఫ్లెక్సీ చింపివేత బీజేపీ నేతల ధర్నా

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన శుభాకాంక్షల ఫ్లెక్సీని కళ్యాణపు శ్రీనివాస్ అనే వ్యక్తి ఉద్దేశపూర్వకంగా చింపివేయడం అత్యంత దురదృష్టకరమైన, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన చర్య అని పేర్కొంటూ రహదారిపై శనివారం బీజేపీ నేతలు ధర్నా నిర్వహించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ ఇటువంటి విధ్వంసక చర్యలు చేయడం సరైంది కాదని, ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తాయని వారు పేర్కొన్నారు. ఫ్లెక్సీని ధ్వంసం చేసిన వ్యక్తిపై పోలీసులు వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్, నాయకులు చేపూరి సత్యనారాయణ, బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేశం, అనుకారి సాయి, గంగు సంపత్, గుర్రం సమర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

సాంకేతికతను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

రుక్మాపూర్ సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్



చొప్పదండి.ప్రభాతవార్త: విద్యార్థులు సాంకేతికతను వినియోగించుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని రుక్మాపూర్ సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శనివారం చొప్పదండి మండలంలోని జడ్పిహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు నాలుగు కంప్యూటర్స్, నాలుగు సీసీటీవీ కెమెరాలు అందజేషారు. సాంకేతిక విద్య అభివృద్ధి చెందడానికి, పాఠశాల భద్రతకు, విద్యార్థుల రక్షణకు ఉపయోగకరంగా ఉండే విధంగా పాఠశాలకు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ వారు అందజేయడం జరిగింది. బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ కోలేటి సతీష్ విద్యార్థులకు అనేక సూచనలు, సలహాలు అందజేశారు. దాతలు అందజేసిన పరిక రాలను సద్వినియోగపరచుకొని భవిష్యత్తులో అత్యుత్తమంగా ఎదగాలని, దానం చేసే గుణం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనేక మోటివేషన్ విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం టీం మెంబెర్స్ ప్రసంగించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు టీం మెంబెర్స్ ను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు, రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ కర్రె ప్రేమలత, మండల విద్యాధికారిని జి జ్యోతి, బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ ఫౌండర్ కోలేటి సతీష్ , మాజీ సర్పంచ్ కర్రె సుమలత శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముద్దసాని రంగన్న, మెంబర్స్ సదానందం, సంతోష్ , రంజిత్, దేవేందర్ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య, మాధవరపు శారద, సంఘనభట్ల సురేందర్, బండపల్లి మల్లికార్జున్ సుంకే ఉమాదేవి, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, సి ఆర్ పి లు సురేందర్, రమేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలోనే టాప్.. రాగంపేట బిఎల్ఓలు

అభినందించిన సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి.ప్రభాతవార్త: మండలంలోని రాగంపేట గ్రామంలో ఓటర్ల నమోదు ప్రక్రియలో ముందంజలో ఉన్న బూత్ లెవల్ అధికారులను (బిఎల్ఓ) బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రామంలోని మూడు పోలింగ్ బూత్‌లలో మ్యాపింగ్ అయిన ఓట్లలో దాదాపు 70 శాతం నమోదును పూర్తి చేసి, నియోజకవర్గంలోనే మొదటి ఐదు స్థానాల్లో నిలిచినందుకు గాను బిఎల్ఓలు కుక్కల లక్ష్మణ్, మామిడి పోచయ్య, బొల్లం సరోజనలను బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఓటర్ సవరణ పత్రాల నమోదులో రాగంపేట గ్రామం నియోజకవర్గంలోనే అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. ఇందుకు కృషి చేసిన బిఎల్ఓలు, ఎన్నికల అధికారులతో పాటు సహకరించిన గ్రామస్థులకు ఆయన అభినందనలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా బూత్ లెవల్ అధికారులతో పాటు పౌర సమాజం కూడా బాధ్యతగా శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఇంకా ఓటు హక్కు నమోదు చేసుకోని వారు ఉంటే, వెంటనే సంబంధిత బిఎల్ఓలను సంప్రదించి ఫారాలను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, సింగసాని కనకయ్య, నరేష్, సిరవేణి మల్లేశం, మొండయ్య, గొల్లపల్లి మునీందర్, ముంజాల అశోక్, గుండె వెంకటేష్, గసిగంటి రవి, మ్యాక ల రాములు , బసరవేణి స్వామి, తిరుపతి, రాచకొండ ఉమేష్, దుర్మట్ల గంగరాజు, భూతగడ్డల కనకయ్య, ఎల్లాల చుక్క రెడ్డి, బోనగిరి శ్రీనివాస్, గడ్డం రాజు, ఆవుల భీమయ్య, లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పెన్నులు పంపిణి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలం పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స, పెన్నులు పంపిణి చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు బండి సంజయ్ కుమార్ ప్రతి సంవత్సరం ఉచిత సైకిల్ పంపిణీ చేయడం జరుగుతుందని సమాజంలోని పేద విద్యార్థుల యొక్క అభ్యున్నతి ధ్యేయంగా బండి సంజయ్ కుమార్ పనిచేస్తున్నాడని పేర్కొన్నారు. పంపిణీ కార్యక్రమంలో విలాసాగర్ అంజయ్య, కోలాపూర్ కార్తీక్, మండల సతీష్, ముద్దం చందు, వెదిరే రాజయ్య, గజ్జల రవి, కంది అంజయ్య, బోడిగే మల్లేశం, కునమల్ల మధు, గద్దె శంకరయ్య, ఉప్పు లక్ష్మయ్య, దొంత శంకరయ్య, రామడుగు నరసయ్య, లక్ష్మణ్, బత్తుల ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిన యువకులు...

రామడుగు ,ప్రభాతావార్త :

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు



చొప్పదండి నియోజక వర్గ అభివృద్ధి పనులకు నియోజక వర్గంలో యువకుల పట్ల చూపిస్తున్న నిబద్ధత కు చొప్పదండి నియోజక వర్గాన్ని రాష్ట్రం లో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలని నిరంతరం కృషి చేస్తూ యువత పెద్ద పీట వేస్తున్న ఎంఎల్ఏ సత్యం పనితనానికి ఆకర్షితులై చొప్పదండి నియోజక వర్గం లోని రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన వార్డు సభ్యులు తూర్పటి అనిల్ ఆధ్వర్యంలో , గదరవేణి తిరుపతి, పైండ్ల రాజు వారితో 100 మంది కి పైగా యువకులు శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ లో చారారు.గంగాధర ప్రజా కార్యాలయం లో వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువకులు దేశానికి ఆదర్శంగా నిలవాలని చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ సంక్షేమ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ ఎంపిపి హరీష్,మాజీ ఎంపీటీసీ ఎడవెల్లి నరేదర్ రెడ్డి,ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేములవాడ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

అగ్రహారం శ్రీ జోడు ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ నేతలు

వేములవాడ అర్బన్ ప్రభాతవార్త

వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి, వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, కరీంనగర్, తెలంగాణతో పాటు దేశ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని, రాజకీయాల్లో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రార్థించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు పండ్లను పంపిణీ చేశారు.అనంతరం వేములవాడ పట్టణంలోని నంది కమాన్ చౌరస్తాలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ



సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు జింక అనిల్, చంద్రగిరి ప్రశాంత్, గుండెకార్ల లక్ష్మణ్, ఎరుగోకుల రమేష్, చల్ల నరసయ్య, పేరంగాని మల్లేశం, కంసాని రాము, సంజీవరెడ్డి, పడగేల బాబు, నాంపల్లి తిరుపతి, రెడ్డవేని రాజు, పోచంపల్లి భాను, ఎట్ల హరీష్, చర్ల దేవరాజ్, జింక శేఖర్, లింగంపల్లి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

కోడె మొక్కు చెల్లించి ప్రత్యేక పూజలు చేసిన నాయకులు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొని బండి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ స్వామివారికి కోడెమొక్కు చెల్లించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బండి సంజయ్ ప్రజాసేవలో మరింత విజయవంతంగా



ముందుకు సాగాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తి ఆయుష్షు వేములవాడ రాజన్న ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, కౌన్సిలర్లు కుమ్మరి శంకర్, వంగాల శ్రీనివాస్, ముత్యం, మైలారం శ్రీనివాస్, నాయకులు రేగుల మల్లికార్జున్, బండ మల్లేశం, గోపు బాలరాజు,కట్కం శ్రీనివాస్,రేగుల శ్రీకాంత్, లక్ష్మీ రాజం, తదితరులు పాల్గొన్నారు..

కోనరావుపేటలో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి వారికి పండ్లు అందజేశారు.అనంతరం బీజేపీ కార్యకర్తలు టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల నాయకులు,బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులో గా ఎస్ఐఆర్ పూర్తి చేయాలి

డిఆర్ఓ రాజశ్రీ

చందుర్తి / ప్రభాతవార్త చందుర్తి మండలంలో సర్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని డిఆర్ఓ జి.రాజశ్రీ అధికారులను ఆదేశించారు. చందుర్తి మండలం మల్యాల, కట్ట లింగంపేట గ్రామాల్లో సర్ కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సర్ గడువు లోగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో సర్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఆర్ఐలు, జిపిఓ లు కీలకపాత్ర పోషించాలని, ప్రతి నిర్ణయం పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని, అనర్హుల పేర్లు తొలగించాలని స్పష్టం చేశారు. తక్కువ నమోదు జరిగిన పోలింగ్ కేంద్రాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని ఆదేశించారు.రోజు వారి దరఖాస్తుల డిజిటలైజేషన్ పురోగతిని ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భూపతి, ఆర్ఐ శ్రీనివాస్,జిపిఓ చాంద్ పాషా ఉన్నారు.



ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త :

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలో శనివారం కేక్ కట్ చేసి, మొక్కలు నాటి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బీజేపీ జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ.. బండి సంజయ్ విద్యార్థి పరిషత్ కార్యకర్త గా, స్వయం సేవక్ గా దేశం కోసం, ధర్మం కోసం అనునిత్యం పోరాటం చేస్తూ.. సామాన్యమైన కుటుంబంలో పుట్టి కార్యకర్త స్థాయి నుండి జాతీయ స్థాయిలో కేంద్ర మంత్రిగా ఎదిగిన సంజయ్ కుమార్ నిండు నూరేళ్ళు అయురారోగ్యలతో ఉండాలని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో అత్యున్నతమైన స్థానంలో ఉండాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, దేశ ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అల్లూరి అశోక్ రెడ్డి, బోయిని రాజు, యువ మోర్చా మండల అధ్యక్షులు పెద్ది శ్రవణ్, గడ్డం రవీందర్, మ్యకాల శ్రీకర్,మ్యకల ఫణీంద్ర, బొబ్బిలి టీంకు, పడాల భరత్, బొబ్బిలి తరుణ్, ఆకుల మాధవ్ , పెద్ది గంగాధర్, పడాల వినయ్, కాల్వ అనిల్, బోండ్ల చందు, నారవేణి హర్ష, బిన్ను తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ వార్త

ప్రజాసేవలో బండి సంజయ్ ఆదర్శం

జన్మదిన వేడుకల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించిన వేములవాడ రూరల్ బీజేపీ నాయకులు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను వేములవాడ రూరల్ మండల బీజేపీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వేములవాడ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ప్రజాసేవను జీవిత లక్ష్యంగా ఎంచుకున్న బండి సంజయ్ కుమార్, సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి కార్పొరేటర్‌గా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా, ప్రస్తుతం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా అంచెలంచెలుగా ఎదిగారని పేర్కొన్నారు. పదవులు పెరిగినా నిరాడంబరతను విడిచిపెట్టకుండా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా తపనతో పనిచేస్తున్న నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడు బండి సంజయ్ కుమార్ అని తెలిపారు. అభివృద్ధి, జాతీయ భావజాలం, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలు యువతకు ఆదర్శప్రాయమని అన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలతో బండి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.జన్మదిన వేడుకల సందర్భంగా ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాల ద్వారానే నాయకుడి పుట్టినరోజు సార్థకమవుతుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య, పల్లికొండ నారాయణ, కార్యదర్శులు మందా రాజేందర్, గుమ్మడి శ్రీనివాస్, చిందం కుమార్, హనుమాజీపేట సర్పంచ్ జంకె మధు, బోల్లారం సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్, పాజుల్‌నగర్ ఉపసర్పంచ్ పోగుల రాకేష్, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ జన్మదినం.... విద్యార్థులకు బ్యాగుల వితరణ

వేములవాడ అర్బన్ ప్రభాతవార్త

వేములవాడ అర్బన్ ఎంపీ యుపిఎస్ నాంపల్లి పాఠశాలలో కీర్తిశేషులు మద్దూరి వెంకటలక్ష్మి జయంతి సందర్భంగా వారి కుమారుడు విఠల్, కుమార్తెలు మీనా, శిల్పా విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ మరియు మధ్యాహ్న భోజనం వితరణ చేయడం జరిగింది విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మద్దూరి వత్సల, ఉపాధ్యాయులు ఉమాదేవి, రజిత ,వినయ్ కుమార్,కమలాకర్ రెడ్డి, శైలజ, సన విద్యార్థులకు అందజేశారు



పేద ఆడబిడ్డల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం

మాతాశిశులో డాక్టర్లను నియమించకపోతే నిరాహార దీక్షలు చేస్తం

డాక్టర్లు లేక మహిళల ఇబ్బందులు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ

మంథని ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లోని పేదింటి ఆడబిడ్డల కాన్పు కష్టాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అధికారంలోకి వచ్చిన 30నెలలుగా మంథని మాతాశిశు ఆస్పత్రిలో డాక్టర్లను నియమించకపోవడం ఇందుకు నిదర్శనమని మంథని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ విమర్శించారు. మంథని లోని మాతాశిశు ఆస్పత్రిలో డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆస్పత్రి ఎదుట బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలకు మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేశారని, అందులో బాగంగా ప్రభుత్వ ఆస్పత్రులకు ధీటుగా మాతాశిశు ఆస్పత్రులను తీసుకువచ్చారని, ఆనాడు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నాయకత్వంలో మంథనిలో మాతాశిశు ఆస్పత్రిని నిర్మాణం చేపట్టి పేదింటి ఆడబిడ్డలకు కాన్పు కష్టాలు తొలగించడం జరిగిందని వివరించారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంథని ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబు గెలిచిన వెంటనే మాతాశిశు ఆస్పత్రిలోని డాక్టర్లను ఇతర ప్రాంతాలకు పంపించారని, ప్రస్తుతం కేవలం సిబ్బంది మాత్రమే ఉన్నారని తెలిపారు. పలుమార్లు ఆస్పత్రికి వచ్చి వైద్యులను నియమించి ఆడబిడ్డల కష్టాలు తీర్చాలని కోరినా మంత్రి పట్టించుకోవడం లేదని, ఆయనకు ఈప్రాంతంలోని ఎవరిపై ప్రేమ లేకపోవడం మూలంగానే వైద్యం అందుబాటులోకి తీసుకురావడం లేదన్నారు. అడబిడ్డ అమ్మతనంలోకి అడుగుపెట్టాలంటే ఎన్ని కష్టాలు పడాలో ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు. వైద్యులను 30నెలలుగా మాతాశిశు ఆస్పత్రిలో వైద్యులను



నియమించకపోవడంతో ఎంతో విలువైన పరికరాలు, యంత్రాలు బూజుపట్టి పోతున్నాయని, కనీసం పరికరాలను వినియోగించుకోవాలని ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హాయాంలో ఆస్పత్రి నిర్మిస్తే అందులో వైద్యులు నియమించకుండా నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని, అలాగే మంథనిలో ఏర్పాటు చేసిన పూల కుండీలను తొలగించారని, తమ ఆనవాళ్లను లేకుండా చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆమె అన్నారు. ఎంతో మంది గర్భిణీలు చికిత్స కోసం మాతాశిశుకు వచ్చి డాక్టర్లు లేకపోవడంతో వెనుదిరిగి పోతున్నారని, ఇలాంటి పరిస్థితులకు కారణం మంత్రి నిరక్ష్యమ్లేనని ఆయన అన్నారు. ఇప్పటికైనా స్పందించి మాతాశిశులో అవసరమైన వైద్యులను నియమించాలని, లేనివక్షంలో మహిళలతో కలిసి నిరాహారదీక్షలు చేపట్టుతామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత ,మాజీ ఎంపీపీ ఎగోలపు కమల,మాజీ జడ్పీటీసీలు తగరం సుమలత, మాధారవేణి శారదా, మాజీ ఉపసర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి, సర్పంచ్ లు కనవేన స్వప్న, కొండ ప్రేమలత, తొంబరపు సుజాత, పోలుదాసరి వనిత, తాటికొండ లక్ష్మీ నాయకురాలు సౌజన్య రెడ్డి, శ్రీ లక్ష్మీ చౌదరి,ఆశకుమారి, గోషిక అరుణ, స్వరూప,పద్మ , అరుణ,వాణి, స్రవంతి,లక్ష్మీ,అశ్వినీ, జ్యోతి, రమాదేవి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు...

మితిమీరిన జనాభాతో పర్యావరణానికి, ఆర్థిక వ్యవస్థకు తీవ్ర ముప్పు

పల్లె దవాఖాన ఇంచార్జ్ బియ్యం లావణ్య ఆందోళన

ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవ సదస్సు

ముత్తారం, ప్రభాతవార్త:



భూమిపై వనరులు పరిమితంగా ఉన్నందున మితిమీరిన జనాభా పెరుగుదల వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ముప్పు వాటిల్లే ప్రమాదముందని పల్లె దవాఖాన ఇంచార్జ్ బియ్యం లావణ్య హెచ్చరించారు. శనివారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లలితారెడ్డితో కలిసి ప్రత్యేక చైతన్య సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1987 జూలై 11 నాటికి ప్రపంచవ్యాప్తంగా జనాభా 500 కోట్ల మార్కును దాటడంతో, ఈ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఐక్యరాజ్యసమితి 1989 నుంచి ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. అపరిమిత జనాభా విస్ఫోటనం కారణంగానే నేడు ప్రపంచంలో ఉపాధి కొరత, ఆహార సంక్షోభం, గృహ వసతి సమస్యలతో పాటు అడవుల నరికివేత, మితిమీరిన కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ లాంటి పర్యావరణ విపత్తులు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణ అనేది కేవలం అంకెలను తగ్గించడం కాదని, మానవ వనరుల నాణ్యతను పెంచడమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యం కావాలని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజల్లో కుటుంబ నియంత్రణ పద్ధతులపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేసి, యువతులకు ఉన్నత చదువులు, ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించినప్పుడే జనాభాను సమర్థవంతంగా అదుపు చేయగలమని పల్లె దవాఖాన ఇంచార్జ్ బియ్యం లావణ్య వెల్లడించారు. సురక్షిత ప్రసవాలు, శిశు మరణాల నివారణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పబ్లిక్ హెల్త్ నర్స్ గ్రేసీమణి, సూపర్వైజర్ రమాదేవి, స్టాఫ్ నర్స్ నరసమ్మ, ఏ ఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

టిపిసిసి ప్రధాన కార్యదర్శి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, ముత్తారం మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం తండ్రి చొప్పరి లింగయ్య శుక్రవారం మృతి చెందారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు సదానందం ఇంటికి వెళ్లి ఆయనను, కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ముత్తారం సింగిల్ విండో చైర్మన్ యాదగిరిరావు, మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కమాన్‌పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినీత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల కిరణ్, అజీమ్ ఖాన్, సూదాటి సంపత్‌రావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



మంథని మున్సిపాలిటీ వార్డు సందర్శనలో మున్సిపల్ చైర్మన్

మంథని ప్రభాతవార్త: మంథని మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వ వార్డులలో వార్డు సందర్శన కార్యక్రమాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. వార్డుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చెత్తను రోడ్లపైన బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి అందజేసి మున్సిపాలిటీతో సహకరించాలని సూచించారు. పరిశుభ్రమైన పట్టణ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, యెల్లంకి వంశీధర్, సంబంధిత అధికారులు,కాంగ్రెస్ నాయకులు ఎరుకల రమేష్, జంభోజు సమ్మయ్య, సానిటేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



మంథని వార్త

మూడ సారి ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారం సాధించిన ఓసిపి1

అభినందించిన ఆర్జీ త్రీ, జి.యం మధుసూదన్



రామగిరి ప్రభాతవార్త కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా నిర్వహించే అత్యుత్తమ గనుల ఎంపికలో భాగంగా 202425 సంవత్సరానికి గాను కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ గనుల స్టార్ రేటింగ్ లో రామగుండం3 ఏరియా లోని ఓసిపి1 ఉపరితల గని ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారానికి ఎంపికైనందుకు సంతోషిస్తున్నామని, రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తూ, ఓసిపి1 ఉపరితల గని వరుసగా మూడవ సారి ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారం సాధించినందుకు అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, ఈ పురస్కారం సాధించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన ప్రతీ ఒక్కరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.ఇదే స్ఫూర్తితో మున్ముందు చక్కని పనితీరును కనబరిచి మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

రామగుండం ఎమ్మెల్యే పరామర్శ



ముత్తారం, ప్రభాతవార్త: కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, ముత్తారం మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం తండ్రి చొప్పరి లింగయ్య శుక్రవారం అనారోగ్యం కారణాలతో కన్నుమూశారు. శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామిలు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ఇంటికి వెళ్లి, ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. లింగయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, మాజీ ఎంపీపీ మల్లవ్ రావు, కార్పొరేటర్ మారెల్లి సుశీల రాజిరెడ్డి, దీటి బాలరాజు, తాడిచర్ల ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు, సీనియర్ నాయకులు కెవి చారి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, సింగల్ విండో డైరెక్టర్ బోల్నేని బుచ్చం రావు, నూనేటి కృష్ణ, గాదం శ్రీనివాస్, సర్పంచులు, ఉపసర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదివరహ స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం

కరీంనగర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

రామగిరి ప్రభాతవార్త కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివాహ స్వామిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని కరీంనగర్ శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం శ్రీ ఆదివార స్వామిని ఆయన దర్శించుకోగా వేద పండితులు మంత్రోత్సవాలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి వద్ద అభిషేకం చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఆలయ కార్య నిర్వహణాధికారి కొసన కాంత రెడ్డి ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డిని శాలువతో సత్కరించి స్వామివారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు తీగల రాజయ్య, చాట్ల రాయమల్లు, కొంతం శ్రీనివాస్, బర్ల సది, బొజ్జ సతీష్, ఆలయ అర్చకులు రామానుజన్ తదితరులు పాల్గొన్నారు.



జనాభా సమతుల్యతలో ఎండపల్లి మండలం ఆదర్శం

మహిళ-పురుషుల నిష్పత్తి దాదాపు సమానం..
అభివృద్ధి ప్రణాళికలకు అనుకూల సంకేతాలు
ఎండపల్లిప్రభాతవార్త



ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా విడుదలైన అధికారిక గణాంకాలు ఎండపల్లి మండలాన్ని జనాభా సమతుల్యతలో ఆదర్శ మండలంగా నిలబెట్టాయి. మండలంలోని మొత్తం 28,853 మంది జనాభాలో 14,438 మంది పురుషులు, 14,415 మంది మహిళలు ఉండగా, ఇరువర్గాల మధ్య కేవలం 23 మంది మాత్రమే తేడా ఉండటం విశేషం. ఇది సమతుల్య జనాభా నిర్మాణానికి నిదర్శనంగా అధికారులు పేర్కొంటున్నారు.మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో ఎండపల్లి గ్రామం 4,122 మంది జనాభాతో అతిపెద్ద గ్రామంగా కొనసాగుతుండగా, గుల్లకోట, కొత్తపేట, పాతగూడూరు, గొడిశెలపేట, అంబారిపేట, కొండాపూర్, రాజారాంపల్లి గ్రామాలు అధిక జనాభా కలిగిన గ్రామాలుగా నిలిచాయి.గ్రామాల వారీగా పరిశీలిస్తే, గుల్లకోట, గొడిశెలపేట, అంబారిపేట, కొండాపూర్, చర్లపల్లి, మారేడుపల్లి, మంజంపల్లి, ఉండెడ, పడకల్, సూరారం గ్రామాల్లో మహిళల సంఖ్య పురుషుల కంటే ఎక్కువగా ఉండగా, ఎండపల్లి, కొత్తపేట, పాతగూడూరు, రాజారాంపల్లి, శానబండ గ్రామాల్లో పురుషుల సంఖ్య స్వల్పంగా అధికంగా నమోదైంది.ఈ ఏడాది ప్రపంచ జనాభా దినోత్సవం థీమ్ "యువత యొక్క ఆశలు మరియు ఆకాంక్షలను గ్రహించడం – నేడు మరియు భవిష్యత్తు కోసం" కావడంతో, యువతకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారిస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఎండపల్లి మండలంలో నమోదైన సమతుల్య జనాభా గణాంకాలు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల అమలుకు బలమైన పునాదిగా నిలుస్తాయని అభిప్రాయపడుతున్నారు.

రాఘవపట్నంలో లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం లంపి స్కిన్ నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగు నెలలు పైబడిన దూడలు, ఆవులు, ఎద్దులకు ఉచితంగా టీకాలు వేశారు.గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్, ఉపసర్పంచ్ సిరవేణి రవి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో పశువులకు లంపి స్కిన్ వంటి అంటువ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఉచితంగా అందించే ఈ వ్యాక్సినేషన్ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ టీకా పశువుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని, గ్రామంలోని ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు.మండల పశువైద్యాధికారి డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ, ముందస్తు టీకాల ద్వారా లంపి స్కిన్ వ్యాధి వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎల్ఎస్ఏ రాజశ్రీ, ఓఎస్‌లు నర్సయ్య, రమేష్, గోపాలమిత్ర శ్రీకాంత్, రైతులు ప్రవీణ్ గౌడ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

-రాష్ట్ర మంత్రి లక్ష్మ్ణ్ కుమార్
ధర్మపురి ప్రభాతవార్త



ధర్మపురి నియోజకవర్గంలోని రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ్ణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలంలోని నక్కలపేట్,దోనూర్, తీగల ధర్మారం గ్రామాల్లో శనివారం నీటి పారుదల శాఖ అధికారితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ కాలువలను పరిశీలించి, సాగునీటి విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లోని సమస్యల్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తీగల ధర్మారం గ్రామంలోని ఓ లబ్ధిదారుడు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా చిర్ర దిలీప్ నియామకం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యదర్శిగా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిర్ర దిలీప్‌ను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.పార్టీలో సుదీర్ఘకాలంగా క్రియాశీల కంగా పనిచేస్తున్న దిలీప్ సేవలను గుర్తించి జిల్లా కార్యదర్శి పదవిని అప్పగించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మంత్రి అడ్లూరి లక్ష్మ్ణ్ కుమార్‌తో పాటు పార్టీ రాష్ట్ర నాయకత్వానికి దిలీప్ కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి, అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని దిలీప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

వేగంగా కొనసాగుతున్న సర్ (ఎస్ఐఆర్) ప్రక్రియ

గొల్లపల్లి, ప్రభాతవార్త:



కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గొల్లపల్లి మండలంలో వేగంగా కొనసాగుతోంది. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయడంతో పాటు, పూరించిన దరఖాస్తులను తిరిగి సేకరిస్తున్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్యూమరేషన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేస్తున్నారు. అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, స్వచ్ఛంద సేవకులు ప్రజలకు ఫారాలు పూరించడంలో సహకరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు.ఈ నెల 24వ తేదీలోపు ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించాల్సి ఉండగా, గడువుకు ఇంకా 12 రోజులు మాత్రమే మిగిలి ఉంది. దీంతో అధికారులు ప్రక్రియను మరింత వేగవంతం చేశారు. ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత బీఎల్‌వోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసి, పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను గడువులోగా సంబంధిత బీఎల్‌వోలకు అందజేసి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

మైనార్టీ కళాశాలలో సీట్ల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

ధర్మపురి,ప్రభాతవార్త.

ధర్మపురి పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాలలో 2026 2027 విద్యా సంవత్సరానికి గాను మిగిలి ఉన్న మైనార్టీ సీట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే. లక్ష్మి శనివారం ఒక ప్రకటన తెలిపారు.మిగిలి ఉన్న సీఈసీ,హెచ్ఈసీ గ్రూపులలోని సీట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఇట్టి అవకాశాన్ని మైనార్టీ విద్యార్థులు సద్వినియోగించుకోవాలని ప్రకటనలో ప్రిన్సిపాల్ కోరారు.

ధర్మపురి వార్త

హామీలు నెరవేర్చుతున్న వార్డ్ సభ్యురాలు

నాలుగు వీధుల్లో సిసి రోడ్లు పూర్తి
బుగ్గారం ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని 11వ వార్డ్ సభ్యురాలు చుక్క లతశ్రీ గంగారెడ్డిఎన్నికల హామీలను నెరవేర్చుతున్నారు. తన వార్డ్ లో నాలుగు వీధుల యందు సి.సి. రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. మరిన్ని వీధులలో సీసీ రోడ్ల నిర్మాణం, రోడ్ల వెడల్పు, మురికి కాలువల నిర్మాణం, వీధి దీపాల స్తంభాలు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి కోసం పక్కా ప్రణాళిక రూపొందించుకొన్నారు. ఇప్పటికే బుగ్గారం గ్రామ పంచాయతీ పాలక వర్గానికి, అధికారులకు తగు దరఖాస్తులు కూడా చేసి ఉన్నారు. వాటి సాధన కోసం నిత్యం కృషి చేస్తున్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మ్ణ్ కుమార్, స్థానిక సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, తోటి పాలక వర్గం సభ్యులు, అధికారులు, బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యదర్శి యం.ఎ. అక్బర్ ల సహకారంతో తన 11వ వార్డులో ప్రజలకు కావలసిన అభివృద్ధి పనులన్నీ చేసి తీరుతానని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇరుకైన రోడ్ల వెడల్పు కోసం కూడా ఆయా వీధులలో గల ప్రజలతో ఇప్పటికే పలు సార్లు సమావేశాలు నిర్వహించారు. సంబంధిత అధికారులను సైతం వార్డు ప్రజల వద్దకే తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం సమీక్ష సమావేశాలు కూడా నిర్వహించారు. పెన్షన్ పొందుతున్న వార్డ్ ప్రజలతో పాటు గ్రామస్తులకు అందరికీ ఇంటివద్దకే సేవలు అందించి 100 ఆధార్ లింక్డ్ తో ఆన్ లైన్ లైఫ్ సర్టిఫికెట్ కార్యక్రమం పూర్తి చేయడంలో వారువంతు పాత్ర కూడా పోషించారు.

శ్రీరాంరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామానికి చెందిన గందె శ్రీరాంరావు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా గందె శ్రీరాంరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన కొప్పుల ఈశ్వర్, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.వెంట మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, ఓరగంటి అశోక్ రావు, కాంపెల్లి హన్మాండ్లు, నేరెల్ల గంగారెడ్డి, కనుకుట్ల లింగారెడ్డి, అలిశెట్టి రవీందర్, ఆకుల నగేష్, బలబత్తుల కిషన్, తొట్ల లక్ష్మీరాజం, గుర్రం మల్లయ్య, కందుకూరి రవీందర్, దాసరి గంగయ్య, అబ్బు షేర్, ఓరుగంటి లక్ష్మీరాజం, షేక్ అలీం తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

రావుల చెరువులోకి డ్రైనేజీ నీరు చేరకుండా శాశ్వత చర్యలు చేపట్టాలి

హరే కృష్ణ గోదాముల పరిశీలన జిల్లా :కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం మంథని పట్టణంలో నిర్మించనున్న మార్కెట్ ఏరియాను, సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయాన్ని, నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని, రావులచెరువు పునరుద్ధరణ పనులను, రావులచెరువు సమీపంలో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలోని సుమారు 40 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం, భోజనం అందించేందుకు ఏర్పాటు చేస్తున్న హరే కృష్ణ గోదాముల ఏర్పాటును పరిశీలించి అధికారులతో పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని, ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని అన్ని పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా నిర్ణీత గడువులోపు నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మంథనిలో నిర్మిస్తున్న మార్కెట్ ఏరియా, సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, మార్కెట్ ఏరియాలో 100 ఫీట్ల రోడ్డు పనులను పరిశీలించి తరగతి గతిన పూర్తి చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.రావులచెరువు పునరుద్ధరణ పనులను నాణ్యతతో పూర్తి చేసి చెరువును సంరక్షించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా డ్రైనేజీ నీరు ఎట్టి పరిస్థితుల్లోనూ రావులచెరువులోకి చేరకుండా శాశ్వత ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.అనంతరం హరే కృష్ణ గోదాముల ఏర్పాటును పరిశీలించిన కలెక్టర్, జిల్లాలోని సుమారు 40 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం, భోజనం అందించే కార్యక్రమానికి అవసరమైన మౌలిక వసతులు, నిల్వ సదుపాయాలు, పంపిణీ ఏర్పాట్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనులను వేగంగా పూర్తి చేసి కార్యక్రమాన్ని సకాలంలో ప్రారంభించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ పరిశీలనలో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్ పెంటరాజు, ఆర్డీవో సురేష్, తహసిల్దార్ ఆరిఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

గగనం...గణన ఫారం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ఫారం నింపడంలో ఓటర్లకు తికమక

ఓటర్లకు అవగాహన కల్పించడంలో అధికారుల విఫలం

అందుబాటులో లేని 2002 ఓటర్ జాబితా ఫారాలు

పంపిణి చేసి చేతులు దులుపుకున్న బిఎల్వోలు

ఫారం నింపేందుకు ఇతరుల వద్దకు పరుగులు పెడుతున్న ఓటర్లు



పల్లెల్లో ఎక్కడ చూసినా ఓటరు జాబితా ప్రత్యేక సంవత్సర సవరణ (సర్) పైనే చర్చ సాగుతోంది. ఓటర్లకు గగన ఫారం నింపడం గగనంగా మారింది. ఎక్కువగా నిరక్షరాస్యులు కావడంతోపాటు మరి కొంతమందికి నింపడం ఎలా తెలియక తలలు పట్టుకుంటున్నారు. కోటర్ సవరణ జాబితా ప్రారంభం నింపేందుకు అధికారులు ఓటర్లకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలం కావడంతోనే ఇలాంటి గందరగోల పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా బిఎల్ఓ లకే ఫారం నింపడం పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం, ఓటర్ అడిగితే ఫారం నింపేందుకు ఆసక్తి చూపక పోవడంతో సర్ ప్రోగ్రాం విజయవంతం అయ్యే పరిస్థితి కనిపించడంలేదు. ప్రస్తుతం వ్యవసాయ పనుల్లో రైతులు కూలీలు వంటచేనులలోని దర్శనమిస్తుండగా ఓటర్ ఫారం నింపే ప్రక్రియ పల్లెల్లో మందకోడిగా సాగుతోంది. 2002 ఓటర్ల గుండెల్లో గుబులురేపుతుంది.ఫక్కాగా ఓటర్ జాబితాను రూపొందించేందుకే సర్ ను చేపడుతున్నామని కేంద్రఎన్నికల సంఘం స్పష్టం చేస్తుండగా, సందేహాలను తీర్చా ల్సిన ఉన్నతాధికారులు, మండల అధికారులు బిఎల్ఓ లు అంటి ముట్టనట్లుగా వ్యవ హరిస్తున్నారు. ఎన్యుమరేషన్ ఫారాలను పూరిం చడం ఓటర్లకు ఇబ్బందికరంగా మారింది. క్యూఆర్ కోడ్ తో ముద్రించిన ఫారంలో ఏ ఒక్క చిన్న తప్పిదంగా పూర్తి చేసిన ఓటరుకు భవిష్యత్తులో ఇబ్బందిపడే పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా చదువుకున్న వారు కూడా అందులోని వివరాలను రాయడానికి తటప టాయించాల్సి వస్తోంది.చాలా చోట్ల ఓటర్ జాబితా సవరణపై ప్రజలకు అవగాహన ఉండక పోవడం, ఫారాలు పట్టుకుని ఓటర్లు చదువుకున్న వారి చుట్టూ ప్రదక్షి ణలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. బి ఎల్ వో లకు 900 నుండి 1200 వరకు ఓటర్ల వివరాలు నమోదు చేయాలని అధికారులు సూచిస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. సహక రించాల్సిన బి ఎల్ వో లు , పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది దూరంగా ఉంటున్నారని తెలుస్తోంది. బీఎల్ వోలు ఓటర్ జాబితా ఇంటింటికీ తిరుగుతుండగా వృద్ధులు మాత్రమే ఇంటి వద్ద ఉంటున్నారు. మిగతావారు ఎక్కడ ఉన్నారని అడిగితే వలస వెళ్లారని సమాధానమిస్తున్నారు. గత్యంతరం లేక బిఎల్ఎలు ఉన్న వారికే ఎన్యుమరేషన్ ఫారాలు అందించి వెను దిరిగారు. బీఎల్ వోలకు ఇప్పటికే అందుకు సంబంధించిన సమగ్ర శిక్షణను ఇచ్చారు. ఇంకా క్షేత్రస్థాయిలో ఓటర్లు అడిగే పలు సందేహాలు నివృత్తి చేసేందుకు వారు ఉన్నతాధి కారులపై ఆధారపడుతున్నారు. ఫారం లో ఉన్న నియోజకవర్గం, భాగం సంఖ్య, క్రమ సంఖ్య, బంధుత్వం తదితర వివరాలు ఎలా పొందువరచాలనేది కొన్నిచోట్ల బీఎల్ వోలకు తెలియక పోవడం విస్మయానికి గురిచేస్తుంది. 2002 జాబితాలో ఉన్న ఓట ర్లు, తాజా జాబితాలో ఉన్న ఓటర్ల కు ఒకే రకమైన ఫా రాన్ని ఇస్తున్నారు. అందులో వేరువేరుగా నింపాల్సి ఉంటుంది. చాలామందికి అవగాహన లేకపోవడం, ఏపిక్ ఎలా తెలుసుకోవాలి అనే విషయం తెలియడం లేదు. ఈ విషయం కూడా బిఎల్ఓ లకు అవగాహన లేకపోవడం వారాల పూర్తి చేయడంలో అడ్డు వస్తుంది.మొదటి కాలంలోనే 2002 నాటి ఓటర్ వివరాలు నమోదు చేయాలని ఎన్నికల సంఘం సూచించడంతో సమస్య ఎదురవుతోంది. ప్రస్తుతం ఓటర్ జా బితాలో పేరు ఉన్నప్పటికీ 2002లో తమ పేరు ఉందా లేదా అనే విషయాన్ని తెలుసుకోవడానికి సాధారణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బి ఎల్ ఓ ల వద్ద ఒక పీడీఎఫ్ రూపంలో మాత్రమే పాత జాబితా ఉండడంతో మొబైల్లో చూసి వివరాలు చెబుతున్నారు. అయితే స్మార్ట్ ఫోన్ వినియోగం తెలియని వారు, నిరక్షరాస్యులు, వృద్ధులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫారాలు అందుకున్న ఓటర్లు వాటిలో వివరాలను సక్రమంగా భర్తీ చేయకపోతే ఓటు హక్కు ఉంటుందా, పోతుందా అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బిఎల్వోలు గ్రామపంచాయతీ వద్ద ఉండి ఓటర్లకు ఫారాలు నింపేలా సహాయపడేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

ఫారం ఇవ్వకపోతే ఓటరు జాబితాలో పేరు గల్లంతే

కొడిమ్యాల, ప్రభాతవార్త:

ప్రస్తుతం ఎన్నికల కమిషన్ చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా కొడిమ్యాల మండలంలో ప్రతి ఓటరికి పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ప్రతి ఓటరు 2002 ఓటరు జాబితాలోని వివరాల ఆధారంగా పూర్తిగా పూరించి, ఒక పాస్‌పోర్ట్ సైజు ఫొటో జతచేసి సంబంధిత బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ)కి జూలై 24వ తేదీలోపు అందజేయాలని తహసీల్దార్ నరేష్ సూచించారు. గడువులోగా ఫారాలను సమర్పించని ఓటర్ల పేర్లు జూలై 31, 2026న ప్రచురించనున్న ఓటరు జాబితాలో లేకపోయే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. అందువల్ల ప్రతి ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఈ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, నిర్ణీత గడువులోపు ఫారాలను సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి ప్రాజెక్టులకు అడ్డుకట్ట !

కేంద్ర వైఖరిపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ విమర్శలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి, సింగరేణి పరిరక్షణ, పెండింగ్ ప్రాజెక్టుల సాధనే తమ ప్రధాన లక్ష్యమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. గత రెండేళ్లుగా నియోజకవర్గ సమస్యలను పార్లమెంట్‌లో నిరంతరం ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని తెలిపారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ.8 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగించేందుకు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి రూ.500 కోట్ల నిధులు సమీకరించేలా చర్యలు చేపట్టామని వివరించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రజలకు అత్యవసరమైన ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి రూ.150 కోట్ల నిధులు మంజూరు చేయించే దిశగా కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తున్నామని చెప్పారు. అంతర్గాం ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు కూడా ఉత్తర తెలంగాణ అభివృద్ధికి కీలకమని పేర్కొంటూ, ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో రాజకీయ కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలను బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటోందని విమర్శించారు.సింగరేణి సంస్థను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీ అన్నారు. రిటైర్డ్ కార్మికులకు నెలకు రూ.10 వేల పెన్షన్ అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. సింగరేణి పరిధిలోని బొగ్గు గనులన్నీ ప్రభుత్వ రంగ సంస్థకే కేటాయించాలని పార్లమెంట్‌లో కేంద్ర మంత్రిని ప్రశ్నించినట్లు చెప్పారు. తాడిచెర్ల కోల్ బ్లాక్2ను సింగరేణికి కేటాయించడం సంస్థ భవిష్యత్తుకు మేలు చేస్తుందని పేర్కొన్నారు. గతంలో బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు అప్పగించినప్పుడు బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు ఎందుకు మౌనం పాటించారని ప్రశ్నించారు.

క్రీడలతో మనసు ఉల్లాసం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి

ఘనంగా ముగిసిన 4 వ యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్2026

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:అనునిత్యం విధులలో ఉండే పోలీసులకు



క్రీడలు ఉత్సాహాన్ని కలిగిస్తాయి అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి పేర్కొన్నారు.అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ జగిత్యాల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్-2026 ముగింపు కార్యక్రమం శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించబడింది. జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందిలో శారీరక దృఢత్వం, మానసిక ఉత్సాహం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు విధి నిర్వహణలో మరింత సమర్థతను సాధించే లక్ష్యంతో నిర్వహించిన ఈ వార్షిక క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి రత్న పద్మావతి , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, హాజరై వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ట్రోఫీలు, పతకాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ .. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఈ క్రీడల్లో పాల్గొనడం/పార్టిసిపేషన్ ముఖ్యమన్నారు. ప్రతిరోజు విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఆటవిడుపుగా ఇలాంటి క్రీడా పోటీల లో పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొందరని అన్నారు. కష్టపడితేనే క్రీడల్లోనైనా, ఏ వృత్తిలోనైనా ఫలితం ఉంటుందన్నారు. పోలీసులు విధుల్లో ఒత్తిడి నుంచి బయటపడడానికి, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి క్రీడలు దోహదపడతాయన్నారు.ఓవరాల్ ఛాంపియన్ డి ఎ ఆర్ జగిత్యాల.. టగ్ ఆఫ్ వార్: విజేతలు: డిఎఆర్- జగిత్యాల, రన్నర్స్ అప్: జగిత్యాల సబ్ డివిజన్.. వాలీబాల్: విజేత డి ఎఆర్- జగిత్యాల, రన్నర్స్ అప్: జగిత్యాల సబ్ డివిజన్.... క్రికెట్: విజేతలు: డి ఎ ఆర్ జగిత్యాల, రన్నర్స్ అప్: వింగ్స్.... హ్యాండ్‌బాల్ విజేతలు: డి ఎఆర్- జగిత్యాల, రన్నర్స్ అప్: మెట్‌పల్లి సబ్ డివిజన్.. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్,సుధాకర్,కరుణాకర్,రాజకుమార్,లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, సైదులు,వేణు,ఎస్. ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కమలాపూర్ లో ఘనంగా బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

కమలాపూర్: ప్రభాత వార్త.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను కమలాపూర్ మండల బీజేపీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. స్థానిక బస్టాండ్ కూడలి వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరి కేక్ కట్ చేసి సంజయ్ దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు సంజయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. అనంతరం కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి ఉన్న రోగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. రోగులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన మండలాధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ గారు, బండి సంజయ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నుండి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, సామాన్య కార్యకర్తగా పార్టీలో చేరి కృషి, నిబద్ధతతో ఈరోజు కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి సంజయ్ చేస్తున్న సేవలు మరువలేనివని, కార్యకర్తలను తన కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారని అన్నారు. ఆ దేవుడు సంజయ్ కి సంపూర్ణ ఆరోగ్యాన్ని, దీర్ఘాయువును ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు.ఈ జన్మదిన వేడుకల్లో మాజీ మండలాధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి, భూపతి ప్రవీణ్, వలిగే సాంబారావు, తోట శంకరయ్య, భోగి భిక్షపతి, కొలను రాములు, వరికోలు రాజేందర్, ఎండి రాజ్ మహ్మద్, జర్రిపోతుల రాజేందర్, బోయిని సుభాష్, గుర్రం సురేష్, చెర్రిపల్లి రతన్ కుమార్, మునిగే రాజు, ఆకినపల్లి రవీందర్, బండ రమేష్, పెండ్యాల తిరుపతిరెడ్డి, పుష్కారి రాంబాబు, చెలిమల్ల సంజయ్, రావుల ఆకాష్, తోట శ్రీకాంత్, కురిమిళ్ళ ప్రవీణ్, బండి నరేష్ తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బండి సంజయ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం హుజూరాబాద్ పట్టణంలో బిజెపి శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా ఉదయాన్నే పార్టీ నాయకులు స్థానిక హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బండి సంజయ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశానికి, రాష్ట్రానికి మరిన్ని సేవలు అందించే శక్తిని ప్రసాదించాలని స్వామిని కోరుకున్నారు.

అనంతరం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్యకర్తల నినాదాలతో అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణం మారుమోగింది. జన్మదిన వేడుకల వేళ సేవా దృక్పథాన్ని చాటుకుంటూ పార్టీ శ్రేణులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా, నాయకులు స్వయంగా పేదలకు, స్థానికులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గుర్రాల నిర్మల రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, సబ్బని రమేష్, గూటం అశోక్ రెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, తుముల శ్రీనివాస్, యాంసాని శశిధర్, ఎండి. ఆజార్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, కొలిపాక శ్రీనివాస్, పుల్లూరి శ్రీకాంత్, మంచికట్ల మురళి, సబ్బని తిరుపతి, పడారి కొమరయ్య, దామెర అనురాగ్, రోహిత్, అంకతి వాసు, కొలిపాక వెంకటేష్ తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ జన్మదిన వేడుకలు

సైదాపూర్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాద కొండాల్ రెడ్డి మాట్లాడుతూ.... సుధాకర్ చేసిన సేవలను గుర్తు చేసుకోని, ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆయన మరిన్ని పదవులను ఆధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, కొత్త తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజ్ కుమార్, కూతురు విద్వాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సాయికుమార్, నాయకులు వెంకటేశం, ఖమ్మం రమేశ్, బోనగిరి అనిల్ కుమార్, మునిపాల రవి, శ్రీ రాఘన్, రాజు గౌడ్, ఆవునూరి పాపయ్య, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా నేత్రదాత కొంక నరసయ్య సంస్మరణ సభ...

వీణవంక ప్రభాతవార్త:

నేత్రదాత కొంక నర్సయ్య సంస్మరణ సభ వారి నివాసం కరీంనగర్ జిల్లా,వీణవంక మండలంలోని ఘన్ముకుల గ్రామంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ పాల్గొని వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను నేత్రదాత భార్య కొంక సత్యమ్మ కుమార్తెలు అల్లుండ్లు హరికృష్ణ మణెమ్మ , ఇంద్రసేనపద్మ. కొంక సతీష్ లకు అందజేసి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. సదాశయ ఫౌండేషన్ గోదావరిఖని పట్టణ అధ్యక్షురాలు కొంక అన్నపూర్ణ మాట్లాడుతూ, నేత్రదాత కొంక నర్సయ్య కుటుంబ సభ్యులను ఆదర్శంగా తీసుకుని ,ఉపయోగపడే నేత్రాలు శరీరం అవయవాలు మరణానంతరం మట్టిలో వృధాగా పోనీయకుండా దానం చేసి మానవజన్మను ధన్యం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఆకుల రాజేందర్, మేరుగు సారంగం, ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, కొంక ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి.....

సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు.జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల మండల సంయుక్త సదస్సు శనివారం కొప్పుల శంకర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసు దేవ రెడ్డి , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్ లు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా



ఖండించారు.రైతులకు తీవ్ర నష్టం కలిగించే వ్యవసాయ విద్యుత్ మూడో డిస్కం ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ విద్యుత్‌ను కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి నెట్టే చర్యలను రైతాంగం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు.డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకుండా రైతాంగాన్ని భూమి నుండి దూరం చేసి కార్పొరేట్ చేతుల్లో పెట్టేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో రోజురోజుకు రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయకుండా కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుందన్నారు. రైతులకు రెట్టింపు ఆదాయం సృష్టిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఆదాయం రెట్టింపు కాకపోగా ఖర్చులు రెట్టింపు అయ్యా యని ఈ మధ్యకాలంలోనే ఎరువుల ధరలు విపరీతంగా పెంచిందన్నారు. వ్యవసాయానికి పెట్టుబడులు పెరగడం మూలంగా రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు.కార్మికుల న్యాయమైన హక్కులను పరిరక్షి ంచే 29 చట్టాలను కుదిస్తూ, కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అలాగే కార్మికుల న్యాయపరమైన హక్కులను బలహీనపరిచే చర్యలను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీజీ రాంజీ పథకాన్ని రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలనీ ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు జీవనాధారమని, దానిని బలహీనపరిచి కేంద్రం నిధులు కోత పెట్టి రాష్ట్ర ప్రభుత్వాల మీద భారం నెట్టేస్తుందని ప్రత్యామ్నాయ పథకాలతో నిర్వీర్యం చేసే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని అన్నారు.రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల హక్కులను కాపాడేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రావికంటి శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు, సిఐటియు మండల కన్వీనర్ జక్కుల రమేష్, రైతు సంఘం మండల అధ్యక్షులు కాయిత లింగారెడ్డి, నాయకులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, జున్నుతుల జనార్దన్ రెడ్డి, రావుల ఓదెలు, కోత్తూరు మల్లయ్య, తిప్పరపోయిన శ్రీకాంత్ , మహంకాళి కొమురయ్య, మిట్టపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

కొండపాక మానేరు వాగు నుండి..... అక్రమ ఇసుక రవాణాకు చెక్.

వీణవంక, ప్రభాత వార్త :

వీణవంక మండలము కొండపాక మానేరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణా జరుగకుండా ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యములో పోలీసు లు శనివారం కందకం తీసి చెక్ పెట్టారు. అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానలు గత సంవత్సర కాలం నుండి అదే వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తూ జీవనోపాధి పొందుతూండే వారని,అంతే కాకుండా పోలీసులు దాడి చేసి పట్టుకొని కేసు లు నమోదు చేసినప్పటికీ,ఇదిలా ఉండగా ఈ గ్రామానికి మైనింగ్ అధికారులు ప్రభుత్వ అనుమతితో రీచ్ ఆన్లైన్ ద్వారా మంజూరైనప్పటికీ,ఆన్లైన్ చేసుకోక వారిలో మార్పు రాకపోవడంతో అక్రమ రవాణా నియంత్రణకు కందకం కొట్టినట్లు పోలీసులు తెలిపారు.

